VISALAANDHRA Phone No. 5301 ఉదయం ★★ Regd No. H. 203

విశాలాంధ్ర

విశాలాంధ్ర
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44-00	....	రు. 58-00
6 నెలలకు	22-00	....	29-00
3 నెలలకు	11-25	....	14-50
నెలకు	3-75	....	5-00

సంపుటి 20 సంచిక 124 | విజయవాడ 10-8-1970 సోమవారం | 6 పేజీలు 12 పై.

ఆంధ్రప్రదేశ్ పంచదార ఉత్పత్తిదారుల ఇబ్బందులు

హైదరాబాద్, ఆగస్టు 9

ఈ సీజన్‌లో ఉత్పత్తిన పంచదారలో 80 శాతం పంచదార కొనుగోలుదారులు లేక గిడ్డంగులలో నిలబడిపోవడంవేర ఆంధ్ర ప్రదేశ్ పంచదార ఉత్పత్తిదారులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

మెదక్ జిల్లాలో వ్యవసాయ కార్మికులపై లాఠీఛార్జి

90 మంది అరెస్టు : బంజర్ల ఆక్రమణ సందర్భంగా పోలీసు అమానుషకాండ

నర్సాపూర్ ఆగస్టు 1

మెదక్‌జిల్లా, నర్సాపూర్ తాలూకా పుట్టగూడ, పొన్నకంచె గ్రామాలకు చెందిన 600 మంది వ్యవసాయకార్మికులు నేడు కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన 60 ఎకరాల బంజరు భూమిని ఆక్రమించుకొని దున్నుచుండగా పోలీసులు అమానుషంగా లాఠీచార్జి చేసి 90 మందిని అరెస్టుచేశారు.

నేటి భూ ఆక్రమణ దళానికి శ్రీయుతులు ఎం. మల్లయ్య, పాండు, టి. వీరయ్య, లక్ష్మయ్య నాయకత్వం వహించారు.

ప్రదేశంలో భూ ఆక్రమణ ఉద్యమంలో పాల్గొంటున్న వ్యవసాయ కార్మికులపై పోలీసులు అరిసిన దౌర్జన్యకాండను తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పరశర్ రెడ్డి ఖండించారు.

తమిళనాడులో అరెస్టుల పెరుగుదల

మద్రాసు, ఆగస్టు 9

భూ ఆక్రమణ ఉద్యమం సందర్భంగా తమిళనాడు ప్రభుత్వం ఇంతవరకు 3,333 మంది కమ్యూనిస్టు కార్యకర్తలను అరెస్టు చేసింది.

సారవంతమైన కావేరిడెల్టా ప్రాంతంలోని ఒక్క తంజావూరు జిల్లాలోనే 2093 మంది కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు.

రాష్ట్రంలో ఎక్కడకూడా అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. పరిస్థితి ప్రశాంతంగా వుంది.

అరెస్టుల వివరాలు:

తంజావూరు 2093, రామనాథపురం 255, కొయంబత్తూరు 200, మదురై 191, దక్షిణ అర్కాట్ 185, సేలం 91, తిరుచి 80, చంగల్‌పట్టు 70, తిరునల్వేలి 60, ఉత్తర అర్కాట్ 59, నీలగిరి 27, ధర్మపురి 27.

భూ పోరాట నిధి

"విశాలాంధ్ర" సంపాదకవర్గ విరాళం

విజయవాడ ఆగస్టు 9

భూ ఆక్రమణ పోరాట కార్యవరణ సంఘం పిలుపునందుకుని విశాలాంధ్ర దిన, వార పత్రికల సంపాదకవర్గం భూ పోరాట నిధికి 100 రూపాయల విరాళంగా యిచ్చింది.

భూ పోరాట నిధికి విరాళాలు పంపే వారి జాబితా విశాలాంధ్ర పత్రికలో ప్రతిదినం ప్రకటించడానికి సంపాదకవర్గం నిర్ణయించింది

అలహాబాదులో నిషేధాజ్ఞలు

అలహాబాద్, ఆగస్టు 8

రేపటినుంచి కమ్యూనిస్టు తదితర వామపక్ష పార్టీలు తలపెట్టిన భూ పోరాటం, ఆగస్టు 10 నుంచి విద్యార్థులు చేసే సమ్మెసందర్భంగా అలహాబాదులో నిషేధాజ్ఞలను జారీ చేశారు.

"భూఆక్రమణ ఉద్యమాన్ని నిర్బంధ చర్యలు అణచలేవు"

శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి స్పష్టీకరణ

చీరాల ఆగస్టు 9

పెల్లుబుకుతున్న భూ ఆక్రమణ పోరాటాన్ని నిర్బంధదర్శకాలద్వారా అణచివేయటం సాధ్యంకానిది ఆంధ్రప్రదేశ్ భూ ఆక్రమణ కార్యాచరణ కమిటీ కన్వీనర్ శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి నేడు ప్రకటనలో పేర్కొన్నారు.

అరెస్టులపై శ్రీ యల్లమందారెడ్డి ఒక ప్రకటనచేస్తూ ఈ క్రింది విధంగా పేర్కొన్నారు:

తమిళనాడులో కమ్యూనిస్టు నాయకుల అరెస్టు వార్తలను విని విభ్రాంతి చెందాను. దుర్బుద్ధితో చేసిన ఈ అరెస్టులను ఖండిస్తున్నాను. పంజాబ్, బీహార్‌లలో వేలాది మంది కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలను అరెస్టు చేయడాన్నికూడా ఖండిస్తున్నాను.

హైదరాబాద్‌లో విషేశాజ్ఞలు విధించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వచర్యలను కూడ ఖండిస్తున్నాను.

ఈచర్యలన్నీ ప్రజాతంత్ర వ్యతిరేకమైనవి. అనవసరమైనవి. నిర్బంధకాండ ద్వారా పెల్లుబుకుతున్న భూ ఆక్రమణ పోరాటాన్ని వారు అణచలేరనేది సత్యం. అరెస్టు అయిన వారి సంతతిని విడుదల చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను. అరెస్టులకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని వినిపించవలసిందిగా ప్రజలందరికి విజ్ఞప్తి చేస్తున్నాను.

50 వేల ఎకరాల ఆక్రమణ

రాజస్థాన్‌లో

జైపూర్, ఆగస్టు 9

రాజస్థాన్‌లో భూ ఆక్రమణ పోరాటం తారస్థాయికి 50 వేల ఎకరాలను ఆక్రమించడం జరిగిందని రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యాలయం ప్రకటించింది.

భూ ఆక్రమణ పోరాటం రెండవ దశ నేడు ప్రారంభమైంది.

అల్వార్ జిల్లా కిషన్‌గఢ్ గ్రామంలో ఆదివాసీ భూములను కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు నేడు ఆక్రమించారు. ఈ సందర్భంగా పోలీసులు లాఠీచార్జి చేసి అరెస్టు చేశారు.

బీహార్‌లోని ఒకే జిల్లాలో 1,113 ఎకరాల ఆక్రమణ

168 మంది కమ్యూనిస్టు కార్యకర్తల అరెస్టు

పాట్నా, ఆగస్టు 9

బీహార్‌లోని షహబాద్‌జిల్లాలోని వివిధ ప్రాంతాలలో నేటి ఉదయం కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు 1,113 ఎకరాల భూమిని ఆక్రమించి, భూమి లేని పేదలకు పంచిపెట్టారని రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ జగన్నాథసర్కార్ యు. యన్. ఐ. విలేకరికి నేడు తెలియజేశారు.

ఆక్రమించిన భూమిలో బిహార్ సిద్‌వారియా పంచదార మిల్లుకుచెందిన "బినుదేవ క్షేత్రం" అనిపిలువబడే 600 ఎకరాలభూమి కూడా వున్నది.

బీహార్‌లో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన ప్రారంభమైన భూ ఆక్రమణ ఉద్యమం పంచర్యంగా తొలిరోజున నేడు గయా, షహబాద్, సరన్, జిల్లాలలో 168 మందిపార్టీ కార్యకర్తలను అరెస్టుచేశారు.

నేటి గయా జిల్లాలో 113మందిని షహబాద్‌జిల్లాలో 5 గురిని సీవాన్‌జిల్లాలో 49 మందిని అరెస్టుచేశారు. బిహార్ కమ్యూనిస్టు కాననపద్యులు శ్రీ బిజాల్‌సింగ్ వున్నారు. శ్రీ బిజాల్‌సింగ్ నాయకత్వాన ఈ 49 మంది సరన్‌జిల్లాలోని బిహార్ సిద్‌వారియా పంచదార మిల్లుకు చెందిన 600 ఎకరాల భూమిని ఆక్రమించుకోవడానికి ప్రయత్నించగా, పోలీసులు వారిని అరెస్టుచేశారు.

యస్. యస్. పి భూ ఆక్రమణ ఉద్యమం

యస్. యస్. పి. నాయకత్వాన నేడు పుర్నియా జిల్లాలో పెద్ద ఎత్తున భూఆక్రమణ ప్రారంభమైంది. భూ ఆక్రమణ ఉద్యమానికిపార్టి అధ్యక్షులు శ్రీ కర్పూరీఠాకూర్, యస్. ఎం. జోషి నాయకత్వం వహించారు.

నాందేడ్ జిల్లాలో శ్రీ రామానంద తివారీ నాయకత్వాన భూ ఆక్రమణ ఉద్యమం ప్రారంభమైంది.

పి.యస్. పి. ఆధ్వర్యాన

పి. యస్. పి. నాయకత్వాన ప్రారంభమైన భూ ఆక్రమణ ఉద్యమం నాందేడ్ జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమై వుంది.

తిరోగమనం



కేంద్రంపై మధులిమాయే పెట్టిన అవిశ్వాస తీర్మానం ఓడిపోయింది—వార్త.

(నేవనల్ హెరాల్డ్ సౌజన్యంతో)

ప్రభుత్వ రంగంలోని పరిశ్రమల అభివృద్ధి

—వెంకట్రామన్ వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 9

ప్లానింగ్ కమిషన్ సూచనలను అమలు పరుచుటద్వారా కొద్ది సంవత్సరాలలో ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలు పరిస్థితి మెరుగు కాగలదని ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ ఆర్. వెంకట్రామన్ నేడిక్కడ అన్నారు.

శ్రీ ఆర్. వెంకట్రామన్ యిక్కడ తెలంగాణా నిధుల విషయమై చర్చలు జరిపి ఢిల్లీ వెళుతూ యీ విషయాన్ని చెప్పారు.

ప్లానింగ్ కమిషన్ చేసిన సూచనలను కేంద్రప్రభుత్వం అమలు పరుస్తున్నందుకు ఆయన తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్లానింగ్ కమిషన్ సూచనల వలన ప్రభుత్వ రంగ పరిశ్రమలకు వస్తున్న నష్టాలు తగ్గిపోయి కొద్ది సంవత్సరాలలో లాభాలు రాగలవన్నారు.

చిన్నకార్ల ప్రాజెక్టు

చిన్నకార్ల ప్రాజెక్టును స్థాపించుటకు ప్లానింగ్ కమిషన్ సుముఖత తెలుపలేదన్నారు. విదేశాలకొరకే యింపుకు కారణమన్నారు ఆయన.

చిన్నకార్ల ప్రాజెక్టుకు ప్రాధాన్యత యివ్వవలసిన అవసరం వుందని ప్లానింగ్ కమిషన్ భావించడం లేదన్నారు.

స్కూటర్ల ఫ్యాక్టరీకి ప్లానింగ్ కమిషన్ ప్రాధాన్యత యిస్తున్నదన్నారు. విదేశ సహకారంతో స్కూటర్ల ఫ్యాక్టరీని స్థాపించుటకు ఎలాంటి యిబ్బందిలేదన్నారు.

విదేశ సంస్థల సహకారంతో స్థాపించదగిన పరిశ్రమల జాబితా నొకదానిని విదేశీ పెట్టుబడుల బోర్డు ప్రకటించిందన్నారు. ఈ జాబితాలో స్కూటర్ల ఫ్యాక్టరీ గూడవుందని ఆయన అన్నారు.

రాష్ట్రప్రణాళికలో తెలంగాణా ప్రాంతపువాటా

అసమగ్రంగా చర్చలు

హైదరాబాద్, ఆగస్టు 9

రాష్ట్ర ప్రణాళికలో తెలంగాణా ప్రాంతానికిచ్చే వాటా విషయమై జరిగిన చర్చలు అసమగ్రంగా ముగిశాయి

ప్రణాళికలో 40 శాతానికి లగ్గకుండా తెలంగాణా ప్రాంతంలో అర్థ పెట్టాలన్న ప్రాంతీయ సంఘం కోర్కెపై ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ ఆర్. వెంకట్రామన్ ముఖ్య ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు, ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ చొక్కారావులతో చర్చలు జరిపారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంకట్రామన్‌ల మధ్య చర్చలు జరిగాయి. ఉపముఖ్యమంత్రి శ్రీ చొక్కారావులుగూడా హాజరయ్యారు.

చర్చలు ముగియలేదని శ్రీ వెంకట్రామన్ చెప్పారు. ఆయన నేడు ఢిల్లీ వెళ్ళిపోయారు. రాష్ట్రప్రభుత్వం, ప్రాంతీయ సంఘం మధ్యగల అభిప్రాయ భేదాలు పూర్తిగా పరిష్కరించ జరిగేలేదు శ్రీ వెంకట్రామన్ చెప్పారు.

ఈ విషయమై తిరిగి సమావేశం జరగగలదని ఆయన అన్నారు.

ఈ రోజు మంత్రిత్వశాఖతోను, యీ విషయానికి సంబంధించిన వర్గాలతోను తాను చర్చలు జరపగలనని చెప్పారు.

ప్రాంతీయ కమిటీ చేసిన పెక్కు డిమాండ్లను పరిష్కరించుటకు పెక్కు కష్టాలు వున్నవని ఆయన అన్నారు.

బస్సు ప్రమాదంలో మరణించినవారి కుటుంబాలకు సహాయం

హైదరాబాద్, ఆగస్టు 10

గత గురువారం విజయవాడ డివిజన్‌లోని కైకలూరు సమీపాన గల లెవెల్ క్రాసింగ్ వద్ద బస్సు, రైలు ఢీకొన్న ఫలితంగా జరిగిన ప్రమాదానికి గురైన వారికి సంబంధి చేసేందుకు ఆంధ్ర ప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ రు. 7,100 మంజూరు చేసిందని కార్పొరేషన్ అధికారులు తెలియజేశారు.

ప్రమాదంలో మరణించినవారి, తీవ్రంగా గాయపడినవారి కుటుంబాలకు, ఒక్కొక్క కుటుంబానికి రు. 300 చొప్పున ఉపశమనంగా యిస్తారు.

విప్లవ యోధుడు త్రైలోక్యనాథ్ మృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 9

ప్రముఖ విప్లవ యోధుడు శ్రీ త్రైలోక్యనాథ చక్రవర్తి ఇక్కడ నేటి ఉదయం గుండెపోటువల్ల మరణించారు. ఆయన మృతికి రాష్ట్రపతి, ప్రధాని యితర రాజకీయ పార్టీల నాయకులు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియచేశారు.

ఆయన వయసు 82 సంవత్సరాలు.

'మహారాజ్' పేరుతో తూర్పు బెంగాల్ ప్రజలకు చిరపరిచితులైన శ్రీ త్రైలోక్యనాథ చక్రవర్తి గత రాత్రి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఏర్పాటుచేసిన విందుకుకూడా పాల్గొన్నారు.

ఆయన ఆగస్టు మాసంలో ఢాకాకు వర్యటించేందుకు వెళ్ళారు.

హృద్రోగంతో బాధపడుతున్న ఆయనకు గత గురువారం విశ్రాంతి తీసుకోవలసిందిగా డాక్టర్లు సలహా యిచ్చారు.

నేటి తెల్లవారుజామున 3.30 గంటలకు శ్రీ త్రైలోక్య మరణించారు.

శ్రీ త్రైలోక్య గదిలోనే ఆయన మనుమడు శ్రీ సమరచక్రవర్తి కూడా నిద్రిస్తున్నారు. తెల్లవారుజామున ఆయన తమ జాతగారిని లేపడానికి ప్రయత్నించగా శ్రీ త్రైలోక్య సమాధానం ఇవ్వలేదు. వెంటనే డాక్టర్లను పిలిపించారు.

డాక్టర్లు గది చేరుకొకముందే ఆయన మరణించారు.

ఆయన స్వాతంత్ర్యోద్యమంలో చురుగ్గా పాల్గొన్న వ్యక్తి.

ఢాకా విముక్తి జరిగిన తర్వాత శ్రీ త్రైలోక్య తూర్పుపాకిస్తాన్‌కు వెళ్ళివస్తుండేవారు. స్వాతంత్ర్యానంతరం ఆయన ఢాకాలో నివసించడం ఇదే మొదటి.

బ్రిటిష్ పరిపాలనా కాలంలో ఆ విప్లవ యోధుడు దాదాపు 30ఏళ్ళపాటు కారాగార శిక్ష అనుభవించారు.

1925,26లో అండమాన్ దీవుల్లోనూ, ఆ తర్వాత బర్మాలోనూ ఆయన కారాగార శిక్షను అనుభవించారు.

ఆయన మరణవార్త విన్నవెంటనే అధిమానులు స్నేహితులు ఆయనభౌతికకాయాన్ని దర్శించడానికి తండోప తండాలుగావస్తున్నారు.

సంతాప సందేశం

శ్రీ త్రైలోక్యనాథ చక్రవర్తి మరణ వార్త తమను దిగ్భ్రమకు గురిచేసిందని, ఆయన

(మిగతా 2వ పేజీలో)

ప్రజా ఉద్యమాల ద్వారానే భూ సంస్కరణలు సాధ్యం

మార్క్సిస్టు ఎడ్యుకేషనల్ సొసైటీ గోష్ఠిలో శ్రీ మోహిత్‌సేన్ ఉద్ఘాటన

హైదరాబాద్, ఆగస్టు 9

ప్రజా ఉద్యమాలద్వారానే అత్యవసరమైన భూ సంస్కరణలు సాధ్యపడతాయని కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సభ్యులు శ్రీ మోహిత్‌సేన్ నేడు యిక్కడ మార్క్సిస్టు ఎడ్యుకేషనల్ సొసైటి నిర్వహించినగోష్ఠిలో పాల్గొంటూ అన్నారు.

ప్రస్తుతం మూడు తరహాల గుత్తపర్యాలు, అనగా హస్తకామక, వ్యవసాయక, విదేశ పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా పోరాడవలసిన అవసరం ఎంతో వున్నదని అన్నారు.

ఈ మూడు తరహాల గుత్తపర్యాలు, ప్రజాతంత్ర ఉద్యమాలద్వారా సాధించిన ప్రయోజనాలకే కాకుండా భవిష్యత్తులో సాధించవలసిన పురోగమనానికికూడా ప్రమాదకారిగా తయారయ్యాయని ఆయన అన్నారు.

భారత పరిస్థితులకు అనుగుణంగా ప్రజాస్వామ్యం, సోషలిజం సాధనకు జరుగుతున్న పోరాటంలో భూ సంస్కరణల ఆవశ్యకత ఎంతో వున్నదని సభలో పాల్గొన్న సభ్యులు వక్తలు నొక్కి చెప్పారు.

అడ్మినిస్ట్రేటివ్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ పన్. వి. సేన్ మాట్లాడుతూ దున్నేవానికి భూమిపై యజమాన్యత హక్కు వుండాలని అభిప్రాయపడ్డారు. వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించే హామీ వుండాలని ఆయన అన్నారు.

దేశ ఉత్పత్తుల పంపిణీకి సమర్థవంతమైన వ్యవస్థ ఒకటి వుండాలనీ, వ్యవసాయ ఉత్పత్తుల బోనస్ వ్యాపారం ప్రభుత్వం ఆధీనంలో వుండి, చిల్లర వ్యాపారం సైతం సంస్థలకు చెందేలా చేయాలని ఆయన అన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆర్థికశాస్త్ర అధిపతి ప్రొఫెసర్ గౌతమ్‌మాథుర్ మాట్లాడుతూ సంస్కరణలను సాంఘికార్థిక రంగానికి అన్వయించినప్పుడే భూ సంస్కరణల చేపట్టడంలో అర్థం వుంటుందని అన్నారు.

పంజాబ్‌లో 200 మంది అరెస్టు

చండీఘర్, ఆగస్టు 9

కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన ప్రారంభమైన భూ ఆక్రమణ పోరాటం సందర్భంగా పంజాబ్ నేడు 200 మందికి పైగా కార్యకర్తలను అరెస్టు చేసినట్లు ఇక్కడికి అందిన అధికార వార్తల వల్ల తెలుస్తున్నది.

శ్రీ సత్యపాల్‌డాంగ్ ఖండన

శ్రీ బసంత్‌సింగ్ హత్యపై

ఖమ్మం, ఆగస్టు 9

స్వతంత్రపార్టీ కాననపద్యులు శ్రీ బసంత్ సింగ్ హత్య, పెద్ద నేరమని పంజాబ్ కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ సత్యపాల్ డాంగ్ నేడు ఖండించారు. నిందితులను తీవ్రంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

శ్రీ బసంత్‌సింగ్ విషాదమరణానికి మరణించారని వ్రతిగా విలేకరులు సమావేశంలో ఒక ప్రకటనద్వారా వెల్లడించారు.

భూ ఆక్రమణ ఉద్యమాన్ని అణచివేయటానికి, పార్టీకార్యకర్తలను అరెస్టు చేయడంద్వారా పంజాబ్ పోలీసులు అణచివేత చర్యలను పూనుకుంటున్నారని విమర్శించారు. అణచివేత చర్యలను వెంటనే ఆపివేయవలసిందిగా ఆయన డిమాండ్ చేశారు.

కడుంబు భూ పరిమితి 30 ఎకరాలు వుండాలని రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ డిమాండ్ చేస్తున్నదని తెలియజేశారు.

మధులిమాయే అరెస్టు

లక్నో, ఆగస్టు 9

సంయుక్త సోషలిస్టుపార్టీకి చెందిన పార్లమెంటుసభ్యులు శ్రీ మధులిమాయేను నేడు వారణాసిలో అరెస్టు చేశారు.

శ్రీ మధులిమాయేతోపాటు కాననపద్యులు శ్రీ శ్యామలాల్ కానుడా, మరొకద్దరు పార్టీ కార్యకర్తలు అరెస్టు అయినట్లు యస్.యస్. పి. కార్యాలయానికి అందిన వార్తలు తెలుపుతున్నాయి.

అడాంఘార్‌లో జరిగే బహిరంగసభలో ప్రసంగించేందుకు శ్రీ లిమాయే వెళుతున్న సందర్భంగా ఈ అరెస్టులు జరిగాయి.

మిరాజ్‌పూర్‌లో ఈరోజు భూముల ఆక్రమణ ఉద్యమానికి నాయకత్వం వహించవలసివున్న యస్. యస్. పి. నాయకులు శ్రీ ప్రభునారాయణసింగ్ ఇంటిపై పోలీసులు ఈ రోజు దాడి చేశారు. శ్రీ సింగ్ యు. పి. మిశ్రమ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు.

ఈ దాడి సందర్భంగా శ్రీ నారాయణ సింగ్ అరెస్టు కాలేదని పార్టీవర్గాలు తెలియచేస్తున్నాయి.

శ్రీ మధులిమాయే అరెస్టును రాష్ట్ర

(మిగతా 2వ పేజీలో)

బరోడా కోట భూముల ఆక్రమణకు యత్నం

శ్రీ బాలచంద్ర త్రివేది ప్రభృతుల అరెస్టు

బరోడా, ఆగస్టు 9

బరోడా మహారాజాఫతేసింగ్ గైక్వాడ్‌కు చెందిన లక్ష్మీ విలాస్ ప్యాలెస్ భూములను కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు యీ రోజు ఉదయం ఆక్రమించుకునేందుకు ప్రయత్నించారు.

ఈ సందర్భంగా 27 మంది కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలను అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో ముగ్గురు స్త్రీలు కూడ వున్నారు.

విషేశాజ్ఞలను ఉల్లంఘించారనే సాకుతో ఈ అరెస్టులు జరిగాయి.

వట్టణ కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ బాలచంద్రాత్రివేది నాయకత్వాన కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు భూములను ఆక్రమించుకునేందుకు మందిదర్శాలవద్దనుండి ప్రదర్శనగా బయలుదేరారు. లక్ష్మీవిలాస్ ప్యాలెస్‌కు 200 గజాల దూరంలో ప్రదర్శన వున్నప్పుడు విషేశాజ్ఞలను దిక్కరించారనే పేరిట పోలీసులు అరెస్టుచేశారు.

బరోడా మహారాజా భూములను ఆక్రమించుకుంటామని కమ్యూనిస్టుపార్టీ ప్రకటించిన దృష్ట్యా నగరంలో నిన్నటినుండి విషేశాజ్ఞలను విధించారు.

గుజరాత్ కమ్యూనిస్టుపార్టీశాఖ కార్యదర్శి శ్రీ సుధోద్ మోహితా న్నతికా విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలో రెండవ దిన భూ పోరాటం ఆగస్టు 16 నుండి ప్రారంభమవుతుందని అన్నారు. ఈసందర్భంగా కచ్‌జిల్లాలోని "సుందర్‌పట్టి" ప్రాంతంలో ఆక్రమణ ప్రారంభమవుతుంది

జూలై ఒకటవ తేదీనుండి ప్రారంభమయిన దేశవ్యాపిత పోరాటం అక్టోబరు 30 వ తేదీతో ముగుస్తుంది.

యు. పి. లో ఉధృతంగా భూముల ఆక్రమణ

ఉత్తరప్రదేశ్‌లో భూముల ఆక్రమణ ఉద్యమాన్ని యీరోజు మరింత ఉధృతంగా సాగించాలని కమ్యూనిస్టుపార్టి నిర్ణయించింది.

గత 5 వారాలుగా జరుగుతున్న ఉద్యమాన్ని యీరోజునుండి ఉధృతంచేసి మిగులు భూములను భూమిలేని పేదలకు పంచాలని నిర్ణయించారు.



యుద్ధ విరమణ పర్యవేక్షణ సమస్య పైత్వరలో ఒప్పందం

పశ్చిమాసియాపై రాజకీయ పరిశీలకుల అంచనా

కైరో, ఆగస్టు 8

సూయజ్ కాల్వ ప్రాంతంలో ఈజిప్టు, ఇజ్రాయిల్‌ల మూడుమాసాల యుద్ధవిరమణను ఏ విధంగా పర్యవేక్షించాలో అన్న సమస్యపై త్వరలో ఒక ఒప్పందం కుదరవచ్చు.

అమెరికా శాంతి ప్రతిపాదనల ప్రకారం ఆరవ, ఇజ్రాయిల్ దేశాలు మూడు మాసాల పాటు యుద్ధాన్ని విరమించాలి.

ఇది ఎలా వుండగా ఐక్యరాజ్యసమితి పర్యవేక్షకులు సూయజ్‌కాల్వ ప్రాంతంలో తమ పనిని నిర్వర్తించుటకు సిద్ధంగా వున్నారు.

యుద్ధవిరమణ భారతీయ కాలమాన ప్రకారం శనివారం రాత్రి పదిన్నర గంటలకు అమలులోకి వచ్చింది.

ఆ తర్వాత ఎలాంటి సంఘటనలు జరగ లేదని ఈజిప్టు సైనిక అధికారులవలన తెలుస్తున్నది.

నిరంతరం జెట్ విమానాల రొదతో, శతఘ్నుల ప్రేలుళ్ళతో సతమతమయ్యే ఈజిప్టు, ఇజ్రాయిల్ సైనికులు ప్రశాంత వాతావరణంలో గడుపుతున్నారు.

పర్యవేక్షణ ఏవిధంగా జరగాలో అన్న విషయమై అమెరికా ఖండంవరకు మాట్లాడ లేదు.

విమానాలద్వారా యుద్ధ విరమణను పర్యవేక్షించాలని భావించబడుతున్నది.

సూయజ్ కాల్వకు ఇటువైపులా ఇజ్రాయిల్, ఈజిప్టుసైన్యాలు వున్నాయి. ఇవి సమీప సైన్యాలు యుద్ధవిరమణను భంగం చేయకుండా ఆకాశంలో విమానాలు అప్పుడప్పుడూ తిరుగుతూ పర్యవేక్షించవచ్చని భావించబడుతున్నది.

జారింగ్ ప్రయత్నాలు

బరాస, ఆగస్టు 8

అరబ్, ఇజ్రాయిల్ దేశాలమధ్య శాంతి సంధానానికి నెహ్రూపుత్రి గున్నార్ జారింగ్ ఆయా దేశాల రాయబారులతో సంప్రదింపులు ప్రారంభించారు.

ఐక్య అరబ్ రిపబ్లిక్ రాయబారి అబ్దుల్లా ఎల్. ఎరియన్, జోర్డాన్ రాయబారి మహమ్మద్ ఎల్. వఫా, ఇజ్రాయిల్ రాయబారి యోసఫ్ టోకాయాలతో దిపాల్ బారీగా జారింగ్ సమావేశాలు జరిపారు.

శాంతి సంధానానికి ఏ ప్రాంతంలో, ఏ సమస్యలు, ఏ స్థాయిలో జరిగినన్ను విషయమై ఇంతవరకు ఎలాంటి ప్రకటన వెల్వడలేదు. అయితే త్వరలో ఒక అవగాహనకు యీ దేశాలు రావచ్చని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

జారింగ్ కార్యాలయానికి ఇజ్రాయిల్ రాయబారి యోసఫ్ పత్రికా "యిని శేషం ప్రాథమిక చర్చలు మాత్రమే" అని అన్నారు.

"ఈ సమయంలో వివిధ విషయాలపై చర్చలు జరపవలసివున్నది." అని అన్నారు.

డాక్టర్ జారింగ్ మాస్కోలోని స్వీడన్ రాయబారి, అయితే ఆయన తన రాయబార కార్యకలాపాలను రద్దుచేసుకొని గత వారాంతంలో న్యూయార్కు వెళ్లారు.

ఉథాంట్ ప్రకటన

ఎత్నిమానియాలో శాంతిని పాదించుటకై డాక్టర్ జారింగ్ అరబ్ ఇజ్రాయిల్ దేశాలతో త్రివర్గచర్చలు జరుపుతున్నారని ఐ. రా. స. ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నేడు భద్రతా సమితిలో ప్రకటించారు.

"ఇది అహ్వానించదగిన ప్రథమ ప్రయత్నం" అని ఆయన అన్నారు.

"శాంతిని సాధించాలని మనః పూర్వకంగా వాంఛించినప్పుడే చిన్నచిన్న అవరోధాలు తొలగిపోగలవు" అని ఆయన అన్నారు.

55 మంది భారత డాక్టర్లు మాస్కో పయనం

న్యూఢిల్లీ, ఆగస్టు 8

8 దేశాల్లో అస్పత్రులు నిర్వహించే పని నాన్ని ప్రత్యక్షంగా పరిశీలించే నిమిత్తం 55 మంది భారతీయ డాక్టర్లు రేపు మాస్కోకు బయలుదేరి వెళతారు.

చికిత్సలో అనుసరిస్తున్న ఆధునాతన పద్ధతులను, అస్పత్రుల పనిచేసే విధానాన్ని గురించి తెలుసుకొనే అవకాశాన్ని భారత డాక్టర్లకు కల్గించేనిమిత్తం భారత మెడికల్ అసోసియేషన్ ఈ పర్యటనను ఏర్పాటు చేసింది.

ఈ బృందం మాస్కో, లెనిన్‌గ్రాడ్, పారిస్, లండన్, అమ్‌స్టర్‌డామ్, ఫ్రాంక్‌ఫర్ట్, జెనీవాలలో రెండు వారాలపాటు పర్యటిస్తుంది.

భూటాన్ అస్పత్రికి రు. 60 వేల విరాళం

రాష్ట్రపతి చే

జల్‌పాయ్‌గురి, ఆగస్టు 8

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఇటీవల భూటాన్ సందర్శించినపుడు భూటాన్ ప్రభుత్వ అనుమతి నిర్మాణానికి 60,000 రూపాయలు విరాళంయిచ్చారు. ప్రస్తుతమున్న ఆసుపత్రికి కూడా పదివేల రూపాయలు విరాళం యిచ్చారు.

ఈ మొత్తంలో ఎక్కువ భాగాన్ని చికిత్స చేసే పరికరాలను కొనడానికి ఉపయోగిస్తారు.

కావేరి జలాలపై ట్రిబ్యునల్

కరుణానిధి సుముఖత

తిరుచనాపల్లి, ఆగస్టు 8

కావేరినదీజలాల వివాదాన్ని పరిష్కరించుకునేందుకు మైసూరు, మద్రాసు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరగాలని తన ప్రభుత్వం భావించటంలేదని నిన్న యిక్కడ తెలియచేశాను.

ఈ వివాదంపై ట్రిబ్యునల్‌ను నియమించాలని తమ ప్రభుత్వం భావిస్తుందని ఆయన అన్నారు.

మైసూరు, మద్రాసు ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్రం భావిస్తున్నట్లు వార్తలపై వ్యాఖ్యానిస్తూ పై విషయం చెప్పారు.

సింహళానికి బర్మా బియ్యం

కొలంబో, ఆగస్టు 9

పౌరులకు ప్రతివారం యిచ్చే రేషన్‌ను నాలుగు పౌరులకు పెంచే నిమిత్తంసింహళ ప్రభుత్వం బర్మానుండి 140,000 టన్నుల బియ్యం కొనుగోలుచేస్తున్నది.

ఎన్నికల సందర్భంగా ప్రధాని సిరిమావో బండారు నాయకే చేసిన వాగ్దానాన్ని తీర్చేందుకు ప్రభుత్వం బియ్యం దిగుమతి చేసుకుంటున్నది.

పంజాబ్ స్వతంత్రపార్టీ కార్యదర్శి హత్య

పాటియాలా, ఆగస్టు 8

పంజాబ్ స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి, శాసనసభ్యుడైన శ్రీ బసంత్‌సింగ్‌ను నేటి సాయంత్రం ఆయన గ్రామంలోని పొలంలో ఎవరో గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు తుపాకితో కాల్చి చంపారు.

ఇంతవరకు అరెస్టు లేవీ జరగలేదు.

పాటియాలా జిల్లా నుండి బయటకువెళ్ళే మార్గాలన్నింటివెంటా పోలీసులను అప్రమత్తు లను గావించాము.

1968 మధ్యంతర ఎన్నికలలో పాటియాలా జిల్లాలోని దనౌలా నియోజకవర్గం నుండి ఆయన పంజాబ్ శాసనసభకు ఎన్నికైనారు.

గుర్తు తెలియని వ్యక్తులు స్టెన్‌గన్‌తో కాల్చి జరిపిన పోలీసులని తెలుస్తున్నది.

పోలీసు ఉన్నతాధికారులు హత్య జరిగిన ప్రదేశానికి వెళ్ళారు.

ఇంతవరకు ఎవ్వరినీ అరెస్టు చెయ్యలేదు.

పంజాబ్ స్వతంత్ర పార్టీ వ్యవస్థాపకులైన నలుగురిలో శ్రీ సింగ్ ఒకరు.

రంగా విచారం

శ్రీ సింగ్ హత్యపట్ల తన గాఢ విచారాన్ని ప్రకటిస్తూ ఆయన కుటుంబీకులకు స్వతంత్ర పార్టీ మాజీ అధ్యక్షులు శ్రీ ఎన్. జి. రంగా ఒక సందేశం పంపారు.

స్వతంత్ర పార్టీ నాయకుని ధీమా

అహమ్మదాబాద్, ఆగస్టు 8

ఇంకా కొంతమంది శాసనసభ్యులు పార్టీ నుండి బయటకు పోయినప్పటికీ గుజరాత్‌లో తమ పార్టీ మనుగడకు భంగం వాటిల్లదని గుజరాత్ స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ హెచ్. యమ్. పటేల్ నేడు చెప్పారు.

నిన్న స్వతంత్రపార్టీ శాసన సభ్యుడు శ్రీ తుంద్రసింగ్ జాదేజా రాజీనామాచేశారు.

శ్రీ పటేల్ నేడు ఒక ప్రకటనలో యిలా పేర్కొన్నారు. జాదేజాతో మాటాడుతూనాలా కొంతమంది స్వతంత్ర పార్టీనుండి బయటకు వస్తారని పత్రికలలోవచ్చిన వార్తలను మేమాపాము. కొంతమంది స్వార్థపరులు పార్టీ నుండి విడిపోయి పార్టీకి కొంతనష్టం చేకూర్చినప్పటికీ పార్టీ బలపడుతుందని ఆయన అన్నారు.

శ్రీ జాదేజ వరోక్షంగా మత తంతోలను రెచ్చగొడుతున్నారని శ్రీ పటేల్ తెలియచేశారు.

20 మంది మేస్త్రీల రిట్రెంచిమెంటు

హైదరాబాద్, ఆగస్టు 8

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన 20 మంది కాంట్రాక్టు సీనియర్ మేస్త్రీలను ఆగస్టు 4 నుండి రిట్రెంచి చేశారు.

ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్ ఉద్యోగుల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ మహమ్మద్ అలీఫుద్దీన్ పట్టణ ఇంజనీరు శ్రీ యస్. కె. మొయినుద్దీన్‌ను కలుసుకొని ఈ విషయంపై చర్చలు జరిపారు. జూనియర్ ఉద్యోగులను ఉద్యోగాల్లో కొనసాగిస్తూ సీనియర్ ఉద్యోగులను రిట్రెంచి చేయడం సాంకేతిక విధానపట్టాలకే వ్యతిరేకమని శ్రీ అలీఫుద్దీన్ ఇంజనీరుకు తెలియచేశారు.

రిట్రెంచిమెంటును రద్దుచేసి, సీనియారిటీ లిస్టును పరిశీలించవలసిందిగా ఇంజనీరు అధికారులు యిచ్చినట్లు తెలుస్తున్నది.

ఇరు వర్గాల మధ్య ఘర్షణలో ఒకరి మృతి

ఖమ్మం, ఆగస్టు 7

ఇక్కడకు దగ్గరలోవున్న తెల్లదేవులపల్లి గ్రామంలో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఒక వ్యక్తి మృతిచెందాడు.

ఈ తనిపోయిన తె. చంద్రయ్య అనే వ్యక్తి కాంగ్రెసు నాయకుడని తెలుస్తున్నది.

తూర్పుపాకిస్తాన్‌లో వరద బీభత్సం

80 లక్షల మంది గురి: రు. 110 కోట్ల నష్టం

ఢాకా, ఆగస్టు 8

తూర్పు పాకిస్తాన్‌లోని ఆరు జిల్లాలలో 80 లక్షలమంది వరదలకు గురైనారని, పాకిస్తాన్ కమ్యూనికేషన్ల మంత్రి వహీద్ చౌదరి నేడు తెలియచేశారు.

25,000 కి. మీటర్లరోడ్లున్న పరిసరాలు పూర్తిగా నాశనమైనదని ఆయన తెలియచేశారు. నష్టం 110.5 కోట్ల రూపాయల వరకు ఉంటుందని అంచనా వేశారు.

ఢాకా, పరిదాపూర్, పబ్నా, మైమన్‌సింగ్, రంగపూర్, బంగర్ జిల్లాలు బాగా దెబ్బతిన్నవని ఆయన తెలియచేశారు.

యాహ్యాఖాన్ ప్రత్యక్ష పర్యవేక్షణ క్రింద సహాయ కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నవి. వరద పరిస్థితులను మంత్రి వర్గం నాలుగు గంటలపాటు చర్చించింది.

తూర్పు పాకిస్తాన్‌ను వరద బాధిత ప్రాంతంగా ప్రకటించమని కొన్ని వందల మంది విద్యార్థులు యాహ్యాఖాన్‌ను కోరారు.

గంగా, పద్మా నదుల నీటిమట్టం యింకా 6 అంగుళాలు పెరగటంతో ఢాకా, నారాయణ్‌గంజ్, పరిసర ప్రాంతాలలో వున్న లోతు నదీతీరాలకు ప్రమాదం ముంచుకొచ్చింది.

ఢాకా, నారాయణ్‌గంజ్‌ల మధ్య రైళ్లను నిలిపివేశారు.

తూర్పు పాకిస్తాను ఉత్తర జిల్లాలో పరిస్థితి మెరుగౌతున్నట్లు తెలియవచ్చింది.

కొన్ని వేలమందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. విమానాలద్వారా ఆహారాన్ని సప్లయి చేస్తున్నారు.

మైసూర్-మహారాష్ట్ర సరిహద్దు వివాదం

శ్రీ హనుమంతయ్య వివరణ

మైసూరు, ఆగస్టు 8

మైసూర్, మహారాష్ట్ర సరిహద్దు వివాదంపై కన్నడ ప్రజలకు ప్రధాని అన్యాయం చేయరని కేంద్ర న్యాయశాఖా మంత్రి శ్రీ హనుమంతయ్య నేడు చెప్పారు.

కొల్హాపూర్ వద్ద ఒక బహిరంగ సభలో ఉపన్యసిస్తూ ప్రధాని హామీ యిచ్చిన తరువాతకూడా ఆమెను నిందించడం ధర్మం కాదు అని అన్నారు.

సరిహద్దు వివాదాన్ని రెండు దేశాలమధ్య యుద్ధంలాగా భావించడం బాధాకరమైన విషయమని ఆయన చెప్పారు.

కేవేసీ, మహారాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై ఆందోళన పద్ధతులను అవలంబించటం దురదృష్టకరమని ఆయన అన్నారు.

శ్రీ కె. యల్. మహేంద్ర అభినందన సభ

హైదరాబాద్, ఆగస్టు 7

శ్రీ కె. యల్. మహేంద్ర శాసనమండలికి ఇటీవల ఎన్నికైన సందర్భంగా ఆయనను అభినందించే నిమిత్తం భారతీయ సెంట్రల్ మెకానికల్ యూనిట్ కార్మికులు సభను ఏర్పాటుచేశారు. సభకు శ్రీ మహేంద్ర మాట్లాడుతూ శ్రమజీవుల అనంతస్థితి, డిమాండ్లను వ్యక్తీకరించటానికి శాసన మండలిని, శాసనసభను వేదికగా వుపయోగించుకోవడంతోపాటు, కార్మికులపరిస్థితులను మెరుగు పరచటానికి ప్రజాపోరాటాలు అవసరమని ఉద్ఘాటించారు.

దోపిడీకి వ్యతిరేకంగా జరుగుతున్న కీలక పోరాటాలలో ప్రస్తుత భూఆక్రమణవ్యవహారం ఒకటని. శ్రమజీవులందరూ ఈ వ్యవహారంలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సభకు శ్రీ అమరాకోటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

ఆర్థిక కార్పొరేషన్‌కు నూతన దరఖాస్తులు

హైదరాబాదు, ఆగస్టు 7

వరుసగా రెండుసార్లు తుపాన్లు సంభవించడం, తెలంగాణా ఆందోళన దృష్ట్యా గత సంవత్సరం పారిశ్రామిక వేత్తలనుండి ఆర్థిక సహాయంకోసం ఆంధ్రప్రదేశ్ ఆర్థిక కార్పొరేషన్‌కు ఎలాంటి కొత్త దరఖాస్తులు రాలేదని కార్పొరేషన్ ప్రకటించిన వార్తకు వివేదికద్వారా తెలుస్తున్నది.

క్రితంలో కొంత మందికి రుణాలు మంజూరు చేయటం జరిగిందని, వారు కూడా ఆ రుణాలను తీసుకోలేదని తెలుస్తున్నది.

"సత్వరమే పోషలిస్టు విధానాలు అమలు"

శ్రీ కె. ఆర్. గణేష్ ప్రకటన

బొంబాయి, ఆగస్టు 9

దేశప్రజలు దీర్ఘకాలం వేచియుండే ఓపిక కోల్పోయారని, అందుచేత ప్రభుత్వ పోషిస్టు విధానాలను త్వరితగతిన అమలు పరచాలని కేంద్ర ఆర్థికశాఖా డిప్యూటీ మంత్రి శ్రీ కె. ఆర్. గణేశ్ నేడిక్కడ తెలియజేశారు.

పోషిస్టు కాంగ్రెసుపార్టీ తన వెండి తన గౌరవార్థం ఏర్పాటుచేసిన విందు సందర్భంగా ప్రధాన అతిథిగా శ్రీ గణేశ్ మాట్లాడుతూ పైవిధంగా తెలియచేశారు. సామాజిక సమస్యలకు అనుగుణంగా పార్టీని సంస్కరించవలసివున్నదని. ఆ విధంగా జరగనట్లయితే పార్టీ తన అస్తిత్వాన్నే కోల్పోతుందని ఆయన అన్నారు.

భూ ఆక్రమణలపై ఉభయ సభలలో చర్చకు డిమాండ్

న్యూఢిల్లీ, ఆగస్టు 7

దేశమంతటా కమ్యూనిస్టుపార్టీ, తదితర పార్టీలు ప్రారంభించిన భూ ఆక్రమణం పోరాటంపై చర్చించాల్సిందిగా పార్లమెంటు ఉభయ సభలలోను నేడు వివిధ పక్షాల సభ్యులు డిమాండ్ చేశారు.

పార్లమెంటు ఉభయ సభలలోను వచ్చే వారం నాటి కార్యక్రమాలను ప్రకటించిన వెంటనే పై డిమాండ్ చేయబడింది.

లోక్‌సభలో కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ విభూతి మిశ్రా, రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ భూపేష్‌గుప్తా యీ డిమాండ్‌ను లేవనెత్తారు.

శ్రీ భూపేష్ డిమాండ్‌ను శ్రీ మోహన్ ధారియా బలపర్చారు.

లిమాయే అరెస్టు

(1వ పేజీ తరువాయి)

యస్. యస్. పి. సహాయ కార్యదర్శి శ్రీ రామశంకర్ కౌశిక్, భూ ఆక్రమణ ఉద్యమ ఆర్గనైజర్ శ్రీ మధుకర సింగ్‌లు ఖండించారు.

పి.యస్.పి, యస్.యస్.పి, కార్యకర్తల అరెస్టు

పూనా, ఆగస్టు 9

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ సతీమణి శ్రీమతి వేణుబాయి చవాన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి సతీమణి శ్రీమతి వత్సలా నాయక్‌ల క్షేత్రాలలో ప్రవేశించేందుకు ప్రయత్నించిన 78 మందిని నేడిక్కడ అరెస్టు చేశారు.

యస్. యస్. పి నాయకులు శ్రీ బాపు కాల్దాతే నాయకత్వాన 42 మంది సత్యాగ్రహులు, ఇక్కడికి 48 కిలో మీటర్ల దూరంలో యశ్వంత్ వద్ద గల శ్రీమతి నాయక్ క్షేత్రాన్ని, మిగతావారు పి.యస్.పి. నాయకులు శ్రీ శ్యామ్‌రావ్ నాయకత్వాన ఇక్కడికి 30 కిలోమీటర్ల దూరంలో పురిరికండం వద్ద గల శ్రీమతి చవాన్ క్షేత్రాన్ని ఆక్రమించుకొనటానికి ప్రయత్నించారు.

రెండు క్షేత్రాలవద్ద ఉక్కు కిరస్త్రాణాలు ధరించిన పోలీసులుకాపలా పెట్టారు. పరిస్థితి ప్రశాంతంగా వున్నదని పోలీసులు తెలియచేశారు.

రెండు పార్టీల నాయకత్వాన నేటినుండి ప్రారంభమైన భూ ఆక్రమణ ఉద్యమంలో భాగంగా, ఈ సత్యాగ్రహం జరిగింది.

త్రైలోక్యనాథ్

(1వ పేజీ తరువాయి)

ఒక గొప్ప విప్లవయోధుడని, ఆయన త్యాగ జీవితం రాబోయే తరాలవారికి ప్రోత్సాహ ప్రేరణలను కలిగిస్తుందని తాము విశ్వసిస్తున్నట్లు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు సంతాప సందేశాన్ని పంపారు.

శ్రీ త్రైలోక్యనాథ్ మృతి పాకిస్తాన్‌కు భారత్‌కూ తీరని లోటుఅని జనసంఘ్ నాయకులు శ్రీ అటల్‌బిహారీ వాజపేయి తమ సంతాప సందేశాన్ని పంపారు.

జీవిత సంగ్రహం

శ్రీ త్రైలోక్య తూర్పు పాకిస్తాన్‌లోని మైమన్‌సింగ్ ప్రాంతంలో జన్మించారు. హైకోర్టులో చదువుకునే రోజుల్లోనే ఆయన హృదయంలో 'దేశభక్తి' బీజం చిగురించింది. బాల్యంలోనే ఆయన భారతదేశ స్వాతంత్ర్యాన్ని గూర్చి కలలు కనేవారు.

అయితే శ్రీ త్రైలోక్య కేవలం స్వాప్నికుడేకాదు; అందుకే అనుశీలన్ పార్టీ అని ఒక విప్లవ పార్టీలో ఆయన చేరారు. సాయుధ పోరాటంద్వారా మాత్రమే భారతదేశ స్వాతంత్ర్యం వస్తుందని 'అనుశీలన్ పార్టీ' వాదిస్తున్నది.

బ్రిటిష్ దురాక్రమణకు వ్యతిరేకంగా యుద్ధం చేయడానికి ప్రయత్నించాడన్న నేరంపై 1914 లో ఆయనకు 10 ఏళ్ళ కారాగార శిక్ష విధించారు.

1924 లో విడుదల అయిన వెంటనే ఆయనను మళ్ళీ నిర్బంధించారు. 1928 లో కూడా ఆయనకు కారాగార శిక్ష అనుభవించారు.

1930-33 మధ్య 6 సంవత్సరాల పాటు రాజకీయ ఖైదీగా నిర్బంధింపబడినారు. ఆ తర్వాత 1939 నుండి 1946 దాకా మళ్ళీ శిక్ష అనుభవించారు. శ్రీ త్రైలోక్యనాథ్ దురాక్రమణ వ్యతిరేక ఉద్యమంలో 30 ఏళ్ళ పాటు కారాగార శిక్షను గడిపారు.

దేశభక్తి, అసమాన ధైర్య సాహసాలే, ఆత్మత్యాగానికి, ఆదర్శ ప్రాయంగా శ్రీ త్రైలోక్య తమజీవితాన్ని సాగించారని పాకిస్తాన్ సభ్యులకు నిస్సాంగా ఆయనను మరణించారని కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా తమ సంతాప సందేశాన్ని పంపారు.

శ్రీ త్రైలోక్య మూర్తీభవించిన విప్లవయోధుడని, ఆయన మరణవార్త విని తాము దిగ్భ్రాంతులమయ్యామని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తమ సంతాప సందేశంలో పేర్కొన్నారు.

విప్లవమే ఆయన జీవిత సందేశమని విప్లవయోధుడుగా జీవించి, విప్లవయోధుడుగానే మరణించిన ధన్యజీవి ఆయన అని ఆర్. ఎస్. పి. ప్రధానకార్యదర్శి శ్రీ జ్ఞానిచౌదరి తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

స్వాతంత్ర్యానికి పూర్వం స్వాతంత్ర్యానంతరము కూడా హిందూ - ముస్లిం ఐక్యత కోసం కృషి చేసిన వ్యక్తి ఆయన అని పీడీకేపీ నాయకులు శ్రీ అబ్దుల్ అలీఖాన్ తమ సంతాప సందేశాన్ని పంపారు.

నిన్నటి కార్యక్రమం మేరకు, శ్రీ త్రైలోక్య ఇవ్వాళ ఉదయం కేంద్ర పెట్రోలియంశాఖ మంత్రి శ్రీ త్రిగుణసేన్‌ను కలవవలసివుంది. తమను నేడు కలవమని, శ్రీ త్రైలోక్య తనను నిన్నరాత్రి కబురుపంపారు. ఆయన ఆకస్మిక మరణంతట్లతామెంతో విచారిస్తున్నామని డాక్టరు సేన్ తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

శ్రీ త్రైలోక్యనాథ చక్రవర్తి దేశప్రజల హృదయాల్లో శాశ్వతంగా చోటు చేసుకున్నారని పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి అజయ్‌ముఖర్జీ తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

శ్రీ త్రైలోక్యనాథ చక్రవర్తి దేశప్రజల హృదయాల్లో శాశ్వతంగా చోటు చేసుకున్నారని పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి అజయ్‌ముఖర్జీ తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

శ్రీ పి. సి. ఘోష్, శ్రీ పి. సి. సేన్ కేంద్ర ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్, విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్, అలిండియా పార్వర్డ్‌బ్లాక్ అధ్యక్షులు శ్రీ హేమంత కుమార్ బసు ప్రభృతులు కూడా విప్లవయోధుని మృతిపట్ల సంతాప సందేశాలు పంపారు.

కలకత్తాలో

శ్రీ త్రైలోక్యనాథ చక్రవర్తి మరణ వార్త విన్నాక కలకత్తా పట్టణ మంతటా విషాదచ్ఛాయలు అలముకున్నాయి. పట్టణంలోని వివిధ రాజకీయ పక్షాల నాయకులు విద్యావేత్తలు, కార్మికులు, సంఘసేవకులు ఆయన మృతిపట్ల గాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

పార్లమెంటేరియన్ల సదస్సు వాయిదా

మతతత్వానికి వ్యతిరేకంగా నిన్న ఢిల్లీలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రారంభించిన పార్లమెంటేరియన్ల సదస్సును, శ్రీ త్రైలోక్యనాథ చక్రవర్తి మృతిపట్ల గౌరవసూచకంగా నేడు వాయిదా వేశారు.

విప్లవయోధుని మృతిపట్ల గాఢసంతాపాన్ని వ్యక్తంచేస్తూ పార్లమెంటేరియన్ల సదస్సు నేడొక తీర్మానాన్ని ఆమోదించింది.

ఆఖరు చర్య

తమ జీవితకర్తి గ్రంథ రచనకు సంబంధించి, నిన్న ఒక ప్రచురణ సంస్థతో ఒప్పందం కుదుర్చుకొని ఒప్పందం పత్రాలపై ఆయన సంతకం చేశారు. అదేఆయన జీవితంలో ఆయన చర్య.

ఢిల్లీలోని సీపర్స్ పట్లిషింగ్ హౌస్‌తో చేసుకున్న ఒప్పంద పత్రంలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా ఆ పబ్లిషింగ్ హౌస్ తరపున సంతకం చేశారు.

శ్రద్ధాంజలి

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ తరపున విప్లవయోధుడు శ్రీ త్రైలోక్యనాథ్ పాతకాయంపై పుష్పమాల వుంచి శ్రద్ధాంజలి సమర్పించారు.

కాంగ్రెస్‌పార్టీ తరపున కాంగ్రెస్ అధ్యక్షులు, కేంద్ర రక్షణశాఖమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ ఆయన పాతకాయంపై పూలమాల వుంచారు. ఆయన ఆ సందర్భంలో 'శ్రీ త్రైలోక్య గొప్ప విప్లవయోధుడని, ఆయన స్వాతంత్ర్య సమరంలో వీరోచితంగా పాల్గొన్న గొప్ప స్వాతంత్ర్య సేనాని" అని ప్రకటించారు.

కలకత్తాలో అంత్యక్రియలు

శ్రీ త్రైలోక్యనాథ చక్రవర్తి మృతదేహాన్ని తీసుకొని వస్తున్న భారత వైమానికదళానికి చెందిన విమానం నేటి సాయంత్రం 5 గంటలకు దమ్‌దమ్ విమానాశ్రయానికి చేరింది.

రేపు ఉదయం కలకత్తాలోని బిర్లింగ్ హూట్ ప్రాంతంలో ఆయన భౌతిక దేహానికి అంత్యక్రియలు జరుపుతారు.

ప్రజలు తమ అంతిమ శ్రద్ధాంజలి సమర్పించే నిమిత్తం, శ్రీ త్రైలోక్య భౌతిక దేహాన్ని నేటిరాత్రి అంతా కలకత్తాలోని దేశప్రియ పార్కులో ఉంచుతారు.

అంత్యక్రియలు రేపు ఉదయం 10 గంటలకు ప్రారంభ మవుతాయి.

యువజన, విద్యార్థి సంక్షేమ కార్యక్రమాల సత్వర అమలు

కేంద్ర విద్యామంత్రి ఉద్ఘాటన

కలకత్తా, ఆగస్టు 9

జాతీయ సామాజిక పునర్నిర్మాణ కార్యక్రమాలలో విద్యార్థులను, యువకులను వాల్గొనేలా చేయాలంటే అందుకు పంచం దించిన వివిధ పథకాలను వెంటనే అమలు జరప వలసిన అగత్యం మెండైనా వుందని కేంద్ర విద్యా మంత్రి శ్రీ వి. కె. ఆర్. వి. రావు నిన్న యిక్కడ ఉద్ఘాటించారు.

రాష్ట్ర విద్యా మంత్రులు, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లు తూర్పు ప్రాంత మండలికి సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

విద్యార్థి, యువజనుల అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం నాలుగవ ప్రణాళికలో రు. 5 కోట్లు కేటాయించబడినవని డాక్టర్ రావు తెలియచేశారు.

తూర్పు ప్రాంతంలో విద్యార్థి, యువజనుల అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరపడంలో ప్రభుత్వం బాగా శ్రద్ధవహిస్తున్నదని, అట్లే ఇతర రాష్ట్రాలలో చేపట్టబోయే కార్యక్రమాలను కూడా కేంద్రం తగిన విధంగా కేటాయిస్తుందన్న ఆశాభావాన్ని కూడా ఆయన వ్యక్తం చేశారు.

నేడు యువతరం అసంతృప్తిని గురించి వ్రస్తావిస్తూ, నేటి యువజనుల అభిప్రాయాలను, భావాలను గ్రహించవలసిన సమయం ఆసన్నమైందని. వారి భావాలను తీవ్రంగా పరిశీలించవలసిన అగత్యం వుందని డాక్టర్ రావు ప్రబోధించారు.

నక్సలైట్ చర్యకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయ సేకరణ

కలకత్తా, ఆగస్టు 8

విద్యాసంస్థల్లో నక్సలైట్లు సృష్టించిన పరిస్థితిని ఎదుర్కొనేందుకు కేవలం పోలీసు చర్యలు మాత్రమే సరిపోవని, నక్సలైట్ల చర్యలకు వ్యతిరేకంగా ప్రజల అభిప్రాయాలను సేకరించాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి డాక్టరు వి.కె.ఆర్.వి. రావు నేడు యిక్కడ పత్రికల వారితో అన్నారు.

ఇందుకు టీచర్లు, విద్యార్థులు, యువజనులు, ప్రజలలో ఈ సమస్యలపై చర్చలు ఏర్పాటుచేయాలని ఆయన సూచించారు.

విద్యార్థులలోని వివిధ వర్గాల వారితో చర్చలు తీసుకొని వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకొని వారి కోరికలను, భావాలను గౌరవించాలని టీచర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు.

విద్యార్థి, యువజనుల సమస్యలపై చర్చకు అఖిలిండియా రేడియో ఇంకా ఎక్కువ సమయాన్ని కేటాయించాలని ఆయన సూచించారు.

నక్సలైట్లు ప్రతి దానిని విధ్వంసం చేయాలని అనుకుంటున్నారు. విద్యా సంస్థలను, జాతీయ నాయకుల విగ్రహాలను ధ్వంసం చేయటంవల్ల దేశంలో విప్లవం వస్తుందా అని ఆయన ప్రశ్నించారు.

జనసంఘ్ ప్రజా వ్యతిరేక వైఖరి

మద్రాసు, ఆగస్టు 9

తమిళనాడు పేదలను మిగుడు తూముల వంచేయడం కమ్యూనిస్టుపార్టి ప్రారంభించిన భూ ఆక్రమణ పోరాటానికి వ్యతిరేకంగా జనసంఘ్ దేశ వ్యాప్తంగా పోరాటాన్ని ప్రారంభిస్తుందని పార్లమెంటులో జనసంఘ్ లీడర్ శ్రీ కేశ్వర్‌లాల్‌గుప్తా నేడిక్కడ ప్రకటించాడు.

భూ ఆక్రమణ పోరాటం దేశంలో పట్టి రాహిత్యాన్ని, అరాజకాన్ని, పోతు హంచేందుకు ఉద్దేశించబడిందని శ్రీ గుప్తా ఆరోపించారు.

కమ్యూనిస్టులను ప్రధానమంత్రి అణచివేయనందున వారిని వ్యతిరేకించే కార్యక్రమాన్ని జనసంఘ్ తీసుకుంటుందని అన్నారు. తమిళనాడు జనసంఘ్ మహాసభను శ్రీ గుప్తా ప్రారంభించారు.

గిరిజనులకు రు. 1 లక్ష పంపిణీ

వరంగల్ జిల్లా కలెక్టరు చే

వరంగల్లు, ఆగస్టు 7

గత ఆదివారం ఇక్కడ జరిగిన సమావేశంలో వరంగల్లు జిల్లా కలెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ 296 మంది గిరిజనులకు లక్ష రూపాయలను పంచిపెట్టారు. వ్యవసాయ కార్యక్రమాలక

విశాఖజిల్లాలో భూ ఆక్రమణ పోరాటంపై విస్తృత ప్రచారం

జిల్లా అంతటా ప్రజానీకంలో పెద్ద సంచలనం: దళాల ఏర్పాటు

(విశాలాంధ్ర విలేకరి)

విశాఖపట్నం, ఆగస్టు 9

విశాఖజిల్లా కమ్యూనిస్టు సమితి నిర్ణయాల ననుసరించి జిల్లాలోని వివిధ ప్రాంతాలలో భూ పోరాట ప్రాధాన్యతను వివరిస్తూ పెద్దఎత్తున ప్రచార కార్యక్రమం సాగుతున్నది.

ఈ సందర్భంగా జూలై 28 వ తేదీన పీలువిపట్నం తాలూకా చిట్టివలసలో బహిరంగ సభ జరిగింది. సభలో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ వై. విజయకుమార్ భూ పోరాట ప్రాధాన్యతను వివరించారు.

కృష్ణదేవిపేట ప్రాంతంలో ప్రచార దళాల ఏర్పాటు

నర్సీపట్నంతాలూకా కృష్ణదేవిపేటలో ఆ ప్రాంత కమ్యూనిస్టుపార్టీ సభ్యులు, సానుభూతిపరుల సమావేశం ఇటీవల జరిగింది. ఈసమావేశానికి సుమారు 25 గ్రామాల నుండి ప్రతినిధులు వచ్చారు. సమావేశానికి శ్రీ గొరిశాయుడు అధ్యక్షత వహించారు. రాష్ట్ర కమ్యూనిస్టునాయకులు శ్రీ వై.విజయకుమార్, భారత కమ్యూనిస్టుపార్టి జాతీయ సమితి నిర్ణయాలను, భూ పోరాట ప్రాధాన్యతను వివరించారు.

జిల్లా కమ్యూనిస్టు నాయకులు, గిరిజన నాయకులు శ్రీ మేకా సూరిబాబు స్థానిక భూ సమస్యలను, రైతాంగం ఎదుర్కొంటున్న చిక్కులను వివరించారు.

కమ్యూనిస్టుపార్టీ నిర్వహిస్తున్న భూపోరాటాన్ని గురించి సందేశాన్ని ఆ ప్రాంతంలోని అన్ని గ్రామాలకు అందేందుకు వీలుగా కమ్యూనిస్టుపార్టీ సభ్యులను, సానుభూతి పరులను, 5 దళాలుగా విభజించి ప్రచార కార్యక్రమాన్ని నిర్ణయించుకున్నారు. స్థానిక యువజన సంఘ నాయకత్వాన మరో దళం ప్రచార కార్యక్రమాన్ని చేపట్టేందుకు సన్నద్ధతను ప్రకటించింది.

నర్సీపట్నంలో సమావేశం

నర్సీపట్నంలో ఆగస్టు 2 న ఆ ప్రాంత కమ్యూనిస్టుపార్టి సభ్యుల, సానుభూతి పరుల సమావేశానికి సుమారు 50 మంది హాజరయ్యారు. సమావేశంలో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ వై. విజయకుమార్ జాతీయ సమితి నిర్ణయాలను, భూ పోరాట ప్రాధాన్యతను వివరించారు. తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కె. నారాయణమూర్తి తాలూకా సమావేశ ఉద్దేశాన్ని వివరించారు.

నర్సీపట్నం తాలూకాలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించేందుకు నాలుగుదళాలను ఏర్పాటుచేశారు.

గిరిజన ప్రాంతంలో ప్రచారం

కశింకోట, గరవాలెం, ముంగర్లపాలెం మొదలైన గిరిజనగ్రామాలలో ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ మేకా సూరిబాబు నిర్వహించిన భూ ఆక్రమణ పోరాటాన్ని గూర్చి వివరించారు.

చింతపల్లిలో

చింతపల్లి తాలూకా కమ్యూనిస్టుపార్టి సభ్యులు, సానుభూతి పరుల సమావేశం ఈ నెల 4 న చింతపల్లిలో శ్రీ వీరన్నపడాల్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో గిరిజన నాయకులు, శ్రీ మేకా సూరిబాబు జాతీయ సమితి నిర్ణయాలను, భూ పోరాట ప్రాధాన్యతను వివరించారు. 5 ప్రచార దళాలను ఏర్పాటు చేశారు. సమావేశానికి సుమారు 15 గ్రామాలనుండి 55 మంది హాజరయ్యారు.

విశాఖ తాలూకాలో

విశాఖ తాలూకాకమ్యూనిస్టుపార్టి సభ్యులు, సానుభూతిపరుల విస్తృతసమావేశం ఈ నెల 5 వ తేదీన విశాఖపట్నంలో జరిగింది. సమావేశంలో జాతీయసమితినిర్ణయాలను, దేశరాజకీయపరిస్థితులను, భూ పోరాట ప్రాధాన్యతను రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ వై. విజయకుమార్ వివరించారు. ఆగస్టు 10 న ప్రదర్శనను జయప్రదం చేసేందుకు నిర్ణయాలు గైకొన్నారు.

భూపోరాటంపట్ల ప్రజలఆసక్తి

భారత కమ్యూనిస్టుపార్టి నిర్వహిస్తున్న భూపోరాటంపట్ల పేద ప్రజలు రైతాంగం, అందునా గిరిజన ప్రాంతంలోని రైతాంగం అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారు. భూపోరాటాన్ని గురించి చూచాయగా విన్న రైతాంగం కమ్యూనిస్టు నాయకులవద్దకు వచ్చి తమ తమ ప్రాంతాలకు వచ్చి నాయకత్వం వహించవలసిందిగా అభ్యర్థిస్తున్నారు. పోరాటానికి తామంతా సిద్ధంగా ఉన్నట్లు ప్రకటిస్తున్నారు.

శీతఖండిలో మొఖాసాదారులొంగుబాటు

శీతఖండి మొఖాసాదారు గిరిజన రైతులను వేధింపులు చేయించేందుకు అన్ని విధాల ప్రయత్నించి, విసిగిపోయి చివరకు రాజీకి దిగారు.

శీతఖండి మొఖాసాలో 240 ఎకరాలకు చాలా కాలంగా గిరిజన రైతాంగం సాగుచేసుకుంటున్నారు. వీరిని బేదఖల్ చేయించేందుకు గత 20 సంవత్సరాలుగా మొఖాసాదారు అనేక ప్రయత్నాలుసాగించారు. ఈ వివాదం కోర్టులలో ఇంకా తేలలేదు. అనేక క్రిమినల్ కేసులు పెట్టబడినాయి. ఒక ఖూనీ కూడా జరిగింది. కొంతమంది రైతులు తైళ్ళపాలయ్యారు. అయినా రైతాంగం భూములను వదలిపెట్టలేదు

గత సంవత్సరం నుండి కమ్యూనిస్టు నాయకులు శ్రీ మేకా సూరిబాబు నాయకత్వాన రైతాంగం పోరాటం కొనసాగిస్తున్నది. పరిస్థితులు గత్యంతరం లేక మొఖాసాదారు రాజీకివచ్చి మూడింట రెండువంతులభూమిని రైతాంగానికి వదాలి కౌలాలో వసూలించేందుకు అంగీకరించారు.

కొమ్మిక మొఖాసాలో పోరాటం

కొమ్మిక మొఖాసాలో సుమారు 2 వేల ఎకరాలకు చాలకాలంగా గిరిజన రైతాంగం సాగు చేసుకుంటున్నారు. ఇటీవల కాలంలో ఆ ప్రాంతం సర్వే జరిగింది. కమ్యూనిస్టు పార్టి, రైతుసంఘం నాయకత్వాన సుమారు 250 కుటుంబాల రైతులు 1800 ఎకరాలకు పట్టాలు పొందారు. బదే కొంతమంది సర్వే అధికారులు, రిసిమ్యూఅధికారులుఅందాలంటిరి 30 కుటుంబాల గిరిజనులకు పట్టాలు ఇవ్వకుండా, మైదాన ప్రాంతంవారికి పట్టాలు ఇచ్చారు. కమ్యూనిస్టుపార్టి నాయకత్వాన ఆ 30 కుటుంబాల గిరిజనులు భూములను వదలిపెట్టకుండా పోరాటం సాగిస్తున్నారు. మైదాన ప్రాంతంనుండి వచ్చిన వారు పోలీసుల సహకారంతో గిరిజన రైతాంగాన్ని బేదఖలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కాని గిరిజన రైతాంగం కమ్యూనిస్టుపార్టి అండదండలతో భూమిని అంటిపెట్టుకొని ఉన్నది.

కమ్యూనిస్టుపార్టి నిర్వహిస్తున్న భూపోరాటం భారంగా అన్యాయంగా ఇవ్వబడిన పట్టాలు రద్దుచేయించి, తమ పేరు పట్టాలు పొందేందుకు గిరిజన రైతాంగం సమాయత్తమౌతున్నది.

పట్టాలు పొందిన గిరిజన రైతాంగం నుండి ప్రభుత్వం అక్రమంగా అధికశిస్తులను వసూళ్ళు చేయకలపెట్టింది. ఇందును వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టి నాయకత్వాన గిరిజన రైతాంగం పోరాటం సాగిస్తున్నది. ఇంతవరకు ఒక్కరైతు కూడా అక్రమంగా విధించిన శిస్తులను చెల్లించలేదు.

ఎమ్మెల్యే రైతాంగం కమ్యూనిస్టుపార్టి నాయకత్వాన పోరాటం కొనసాగిస్తున్నది. ఇక్కడ చాలకాలంగా సాగుచేస్తున్న గిరిజన రైతాంగాన్ని భూములనుండి వెళ్ళగొట్టేందుకు భూస్వాములు యత్నిస్తున్నారు. ఈ భూస్వాములు ఆటవీశాఖవారి శ్రీ సాగి సూర్యనారాయణరాజు బంధువులు. గిరిజన రైతాంగం ఎన్నోకష్టాలు ఎదుర్కొంటూనాలుగేండ్లుగా కమ్యూనిస్టుపార్టినాయకత్వాన పోరాటం కొనసాగిస్తున్నది. ఈరైతులంతా కమ్యూనిస్టుపార్టి నిర్వహించే భూపోరాటంలో భాగంగా పట్టాలు పొందేందుకు ఆందోళన సాగిస్తున్నారు.

తాండవ రిజర్వాయర్ రైతుల సమస్య

తాండవ ప్రాజెక్టునిర్మాణ సందర్భంగా 14 గ్రామాలు ముంపుకు గురౌతాయి. అక్కడ వున్న రైతాంగానికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తున్నది. ఆ రైతులకు భూవసతి చూపించాలని నష్టపరిహారం చెల్లించినతరువాత సమస్య పరిష్కారం కాదని కమ్యూనిస్టుపార్టి తెలిస్తున్నది. యువజన కార్యకర్తలు ఆ గ్రామాలకు వెళ్ళి భూవసతి చూపించాలని రైతులకు ఉద్బోధిస్తూ కమ్యూనిస్టుపార్టి నిర్వహించే భూపోరాటంలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

అంతర్లంలో భూ ఆక్రమణకు రైతుల సన్నద్ధత

చింతపల్లి సమీపంలోని అంతర్లంవద్ద సాగు చేసుకుంటున్న భూమి నుండి రైతులను వెళ్ళగొట్టే ప్రభుత్వం డైరీ ఫారమ్ పెట్టింది. ఈ డైరీ ఫారమ్ పేరుతో వెయ్యి ఎకరాలను ఆక్రమించి కూర్చున్నారు. డైరీ ఫారమ్‌ను అభివృద్ధి చేయాలంటే అదీలేదు బండగుట్టలా పెట్టి కూర్చున్నారు. కమ్యూనిస్టుపార్టి నాయకత్వం వహిస్తే తిరిగి తమ భూములు ఆక్రమించుకునేందుకు అక్కడి రైతాంగం సంసిద్ధతను ప్రకటిస్తున్నది.

సర్వే సెటిల్‌మెంటులో అవ్యవస్థలు

చింతపల్లి ఏర్కాలో ప్రస్తుతంసర్వేజరుగుతున్నది. సర్వే జరిపి సాగులోవున్నభూములకు రైతుల పేరిట పట్టాలు ఇవ్వవలసివున్నది. కాని ముఖాదారుల నుండి లంచాలు పుచ్చుకొన్న సర్వే అధికారులు తమకు ఇష్టమైన రీతిగా పట్టాలిస్తున్నారు.

యలమంచిలిలో సమావేశం

యలమంచిలిలో ఆగస్టు 1 న తాలూకా కమ్యూనిస్టు కార్యకర్తల సమావేశం జరిగింది. భూ పోరాటానికి తాలూకాలో గల అవకాశాలను గురించి పరిశీలించారు.

పెద్దపల్లి తాలూకాలో

కరీంనగర్, ఆగస్టు 9

కరీంనగర్ జిల్లా పెద్దపల్లి తాలూకాలో రెండు ప్రాంతాల్లో 500 ఎకరాల బండను ఆక్రమణచేయాలని తాలూకా కమ్యూనిస్టు పార్టి సభ్యుల జనరల్‌బాడీ సమావేశం నిర్ణయించింది.

ఈ సమావేశం జూ నెల 15 వ తేదీన జరిగింది. జిల్లా సమితికార్యదర్శి శ్రీ వెంకట నారాయణ, భూపతి వెంకటన్నయ్య వివరించారు.

పసిపూరం తాలూకా మాధవాపురం కాసు చెర్వు సాగుదార్లు ఆక్రమించినభూమిని సాగు చేయకుండా అధికారులు పోలీసులమద్దతుతో అడ్డంకులు కల్పిస్తూ 80మందిమీద అక్రమ కేసులు బనాయించారు. ఆయా కేసులను ప్రభుత్వం వెంటనే పునఃసమీక్షించుకొని సాగుదార్లకు న్యాయం చేకూర్చవలసిందిగా కోరుతూ ఒక తీర్మానం చేశారు.

ఎన్ని అడ్డంకులు వచ్చినా మాధవాపురం కాసు చెర్వులో సాగు కొనసాగించాలని, ఆ కార్యక్రమానికి శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరి నాయకత్వం వహించాలని, కాకినాడ, పిఠాపురం తాలూకాల్లోని జిల్లాసమితి సభ్యులు కూడా ఈ ఉద్యమంలో బాధ్యత వహించాలని తీర్మానించారు.

సైకిల్ ప్రదర్శన

పిఠాపురం, ఆగస్టు 8

భూ ఆక్రమణ పోరాటాన్ని బలపర్చుతూ తూర్పు గోదావరిజిల్లా పిఠాపురం తాలూకా ఉప్పాడ కొత్తపల్లి గ్రామ కమ్యూనిస్టుగా రైతు, చేనేత, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యాన సైకిల్ ర్యాలీ ఆగస్టు 2వ తేదీ జరపబడింది.

సుమారు 50 సైకిళ్ళపై 100 మంది ఎర్రజెండాలతో ఉప్పాడ, కొత్తపల్లి, కొండెవరం గ్రామాలలో ప్రదర్శన చేశారు.

రాత్రి 9 గంటలకు కొత్తపల్లిలో శ్రీ రావు రంగనాయకులు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ, తాలూకా సమితి కార్యదర్శి శ్రీ మొగిలి సూర్యారావు ప్రసంగించారు.

గోపికృష్ణ త్యాగనిరతి

నెల్లూరు, ఆగస్టు 8

నెల్లూరుజిల్లాకు చెందిన కృ. పి. గోపికృష్ణ ఈనెల 3వ తేదీన మద్రాసు జనరల్ ఆస్పత్రి బ్లడ్ బ్యాంకులో 37 వ మారు రక్తదానం చేశాడు.

పురోగమించే భూ పోరాటం

(4 వ పేజీ తరువాయి)

రైతులు, వ్యవసాయ కార్మికుల క్రియాశీలతాలను ప్రతిబింబిస్తోంది.

భూ పోరాటం కొనసాగుతూనే వుంటుంది.

ఈ భూపోరాటం యీ సీజన్‌లోనో, యీ సంవత్సరంలోనో ఆగిపోయేదికాదు. ప్రతి సంవత్సరం వ్యవసాయ కమతంలో ప్రభుత్వ భూములు భూమిలేని పేదరైతాంగానికి వంపిణీ చేసేవరకు, దట్టమైనదిగా భూస్వాములు ఆక్రమించిన అదివాసీ ప్రజల భూములు తిరిగి వారికి సంక్రమించేవరకు, అభ్యుదయకరమైన భూకమతాల గరిష్టపరిమితిని ప్రవేశపెట్టి వ్యవసాయ కార్మికులకు, పేదరైతాంగానికి మిగులు భూములు వంపిణీచేసేవరకు యీ పోరాటం కొనసాగుతూనే వుంటుంది.

ఈ మహత్తర కర్తవ్య నిర్వహణను కమ్యూనిస్టుపార్టి ఒక్కటే పూర్తిచేయలేదు. ఐక్యరైతుసంఘంలోకి వ్యవసాయ కార్మికులను, పేదరైతాంగాన్ని సమీకరించేందుకు, ఉద్యోగ గ్రామీణ ప్రాంతాల్లోని అభివృద్ధి నిరోధక సామ్రాజ్య వ్యవస్థను కూల్చేందుకు, విభిన్న రాష్ట్రాలలో అతివాద, ప్రజాస్వామ్య ప్రభుత్వాలు నెలకొనేందుకు మార్గాన్ని సుగమం చేసేందుకు అన్ని అతివాద, ప్రజాస్వామిక పార్టీలు బిక్కమనకుండిన అవసరం వుంది. కాని మధ్యవర్తిత్వపు యిరకు అతివాద, ప్రజాస్వామిక పార్టీలు ఉద్యోగంలో వమనిందడం లేదు, కాని తమ శక్తియుక్తులను అంతరంగిక పోరాటాల్లో వ్యయపరిస్తున్నాయి. అందువలన మన్నర పోరాటాల్లో మనకు శక్తియుక్తులను వృథా చేసుకుంటూ భారత కమ్యూనిస్టు పార్టి, అఖిల భారత కిసాన్‌సభ, ఏ. ఐ. ఎ. యు. లతో కలసి యీ అఖిల భారత కమ్యూనిస్టుపార్టి ఆశిస్తోంది.

మార్క్సిస్టుల గూండా చర్యలు

ఖమ్మం తాలూకా రామన్నపేటలో

ఖమ్మం, ఆగస్టు 9

ఖమ్మం తాలూకా రామన్నపేట గ్రామంలో మార్క్సిస్టు పార్టీ పేరుచెప్పుకునే భూస్వాములు గూండాలను ప్రోగుచేసి ఆ గ్రామంలో వారు చేసే రాక్షసకృత్యాలు రోజు రోజుకూ మితిమీరుతున్నవి. వారికి వ్యతిరేకంగా వున్నవారినిహింసించడం, సాంఘిక బహిష్కరణ గావించడంలాంటి చర్యలతోపాటుగా దారి దోపిడిలాంటి అనేక అకృత్యాలెన్ని గావించినప్పటికీ ఆగ్రామంలో శాంతి భద్రతలపేరిట మకాంవేసివున్న పోలీసులు కూడా వారి చర్యలను అణచలేక పోవడం మూలాన సామాన్యప్రజలకు భద్రత లేకుండా పోయింది.

ఆ గ్రామంలో వారి విరంకుశ చర్యలకు తట్టుకోలేని ప్రశేఖరావనే విరుపేదఖమ్మం పట్టణానికి వలస వచ్చి ఇప్పుడు బురహాన్‌పురం ప్రజల శరణుజొచ్చి కుట్టు మిషన్ పెట్టుకొని పొట్టపోసుకుంటున్నాడు. ఇతని మన్ను గేదెను గడ్డిపోసం ఆ గ్రామంలో శ్రీ బోజెర్ల సత్యనారాయణ గారి దగ్గర మరుక్కొని యీ నెల 3 వ తేదీనాడు ఉండకట్టుకొని ఆ గ్రామం వెళ్ళగానే పిలుచుకు వ్యతిరేకంగా వున్న సత్యనారాయణ వద్ద గడ్డి ఎందుకు అడుక్కున్నావురా అని శ్రీ జానీసాహెబ్‌ను పట్టుకొని విపరీతంగా దాడిచేశారు.

అంతేకాక కిరాయికుదిరిన బండివారిని కూడా బెదిరించి బండిని విరగొట్టాలని చూచినకికి వారు ఎలాగో తప్పించుకొని బయట పడ్డారు.

తనను అన్యాయంగా హింసించి, తనపనికి ప్రయత్నించినందుకు శ్రీ జానీసాహెబ్ ఖమ్మం రూరల్ పోలీసుస్టేషనలో దరఖాస్తు యిచ్చాడు. తనను ఆ గ్రామ భూస్వాములు, వారి గూండాలైన చెమ్మచుర్ల గోపయ్య నూకారపు సీతారామయ్య, బండి వెంకటేశ్వర్లు, తాటికొండ సుబ్బయ్య, వెంకటేశ్వర్లు మొదలైనవారు హింసించారని దరఖాస్తులో తమకు పోలీసులకు తెలిపాడు.

దెబ్బలు తగిలిన శ్రీ శేఖ జానీసాహెబును పోలీసులు ఆస్పత్రికి ఎంపించి తగు దర్యాప్తు జరుపుకున్నారు. జానీసాహెబ్‌పై జరిగిన యీ అత్యాచారాన్ని బురహాన్‌పురం ప్రజలంతా గర్హిస్తూ అనేకమంది ప్రజలు ఆయన్ను పరామర్శించారు. గూండాల దెబ్బలవల్ల ఆయన వల్లంతా వాచిపోయింది. లేవలేని స్థితిలో వున్నాడు.

శృంగవృక్షంవద్ద బస్సు ప్రమాదం

భీమవరం, ఆగస్టు 9

భీమవరం తాలూకా శృంగవృక్షం గ్రామంలో ఆర్. టి. సి. బస్సు క్రింపడడం ఒక చిన్నపిల్ల, ఒక వ్యక్తి గాయపడ్డారు. పిల్లకు చిన్నపాటి దెబ్బలు తగిలాయి. వ్యక్తికాళ్లు విరిగింది. భీమవరం ఆసుపత్రికి చేర్చినారు. ఆర్. టి. సి. బస్సు ఎద్దును బళ్ళను తప్పుకొని వస్తుండగా చిన్న పిల్లతో సైకిల్ త్రొక్కుకు వస్తున్నవ్యక్తి వెనుక వైపు క్రింపడి గాయపడ్డాడు.

సామర్లకోట సమితి అధ్యక్షుని ఎన్నిక

పెద్దాపురం, ఆగస్టు 9

సామర్లకోట పంచాయతి ఎన్నికలు గత నెల 18 వ తేదీ గొడవలమధ్య వాయిదా పడినవి. ఆగస్టు 4 వ తేదీ తిరిగి ఎన్నికలు జరగాయి. స్థానిక ఎం. ఎల్. ఎ. ఓటుతో సమితిలో 54 మంది సభ్యులు గలరు.

గతంలో అధ్యక్షులుగా పని చేసిన శ్రీ వర్మరాయి సోమరాజు శ్రీ కొండపల్లి కృష్ణమూర్తి మధ్య తీవ్రమైన పోటీ జరిగింది. ఈ ఎన్నికల్లో ఓటర్లను ఉభయవర్గాలవారు రోజూనుండి వారి వారి క్యాంపుల్లో వుంచినారు. పోలుకలేకుండ జరుపుచేశారు. ఇద్దరికీ తమ వారి వారి వర్గాలవారు సహకరించినందున కలెక్టర్ 144 సెక్షన్ విధించి గట్టిబందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

కౌంటింగ్‌లో ఉభయవర్గాలకు చెరిసమానపు సీట్లు లాభించి వచ్చినవి. శ్రీ కృష్ణమూర్తి కౌంటింగ్‌లో ఓడిపోయినందున అందని వర్గయుడు శ్రీ చెరికాని వెంకటరావు. శ్రీ సోమరాజుతో అధ్యక్షులుగా పోటీచేశారు. శ్రీ సోమరాజుకు 31 ఓట్లు. చెరికాని వెంకటరావుకు 27 ఓట్లు వచ్చాయి. శ్రీ సోమరాజు అధ్యక్షులుగా ఎన్నికైనారు.

సమితి ఉపాధ్యక్షులుగా శ్రీ రావు వెంకటకృష్ణారావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

నింజమూరు సమితి పోషల్ వెల్‌ఫేర్ స్కూళ్ళ టీచర్ల ఇక్కట్లు

నింజమూరు, ఆగస్టు 8

నెల్లూరుజిల్లా నింజమూరు సమితిలో పోషల్‌వెల్‌ఫేర్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల పరిస్థితి చాలా అధ్వాన్నంగావుంది.

1970 సంవత్సరం మార్చినుండి జూన్ 5 తేదీవరకు జీతాలులేవు. ఉపాధ్యాయులకు కెంపులు హక్కుకుండి కాయకుండే కెంపులుంజూపుచేయబడినవి. ఆ కాలం జీతాలు వచ్చుటగానిలేదు. ఇదివరకు చేసినవారికి డి. ఎ. లు ముట్టడంలేదు.

ఇన్క్రిమెంట్లు యివ్వటంలో ఆలస్యం జరుగుతూవుంది. యివ్వగా తర్వాత కూడా అరియర్స్ యివ్వడంలేదు.

ఇన్క్రిమెంట్లు తాలూకాగాని, కెంపుల తాలూకాగాని జీతాలు యివ్వబడలేదు. స్పెషల్ ప్రావిడెంటు ఫండు సమితి ఉపాధ్యాయులకు 33 మందికి యివ్వలేదు. మిగతా వారికి ఇవ్వడంలేదు.

రేడియో

మంగళవారం ఆగస్టు 11

శక 1892 ★ శ్రావణ - 20

విజయవాడ

357.1 మీ (840 కిలో సైకిళ్లు)

ఉదయం: 6.00 వందేమాతరం, సుప్రభాతం, ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని, త్యాగరాజ కీర్తనలు, హిందీ భజనలు; 6.40 అం. వా: 6.45 సూక్తిముక్తావళి; 6.50 పొలంపనులు; 7.00 తె. వా: 7.15 పి. సుబ్రహ్మణ్యశాస్త్రి-వీణ; 7.45 సంగీతశిక్షణ (జానియర్లకు) 8.00 హిం. వా: 8.15 అం. వా: 8.30 యువభారతి 9.00 శిష్ట ప్రసార కృష్ణమూర్తిశాస్త్రి; 9.30 సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నత పాఠశాలలకు; 12.05 చిత్రతరంగిణి; 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 వనితావాణి; శ్రీల కార్యక్రమం; 1.30 అం. వా: 1.40 సినిమాపాటలు; 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన; 2.01 విరామ సంగీతం; 2.10 ఉన్నత పాఠశాలలకు; 2.30 సమాప్తి.

సాయంత్రం: 5.30 పి. సుబ్రహ్మణ్యశాస్త్రి-వీణ; 5.55 స్థానిక ప్రసారములు; 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 పురాణకాలక్షేపం (భారతమునుండి); 6.25 వ్యవసాయ దారులకు వార్తాప్రసారం; 6.30 కల్పలత; 7.00 తె. వా: 7.15 పాటసీమలు; 7.45 యువభారతి; 8.15 రేడియో న్యూస్ రీల్; 8.25 శిష్ట ప్రసార కృష్ణమూర్తిశాస్త్రి; 8.45 హిం. వా: 9.00 అం. వా: 9.15 హై. రిలే; 9.30 హరికథ; 10.30 అం. వా: 10.35 జన గణ మన-ప్రసారసమాప్తి.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో సైకిళ్లు)

ఉదయం: 6.25 వందేమాతరం; 6.30 భక్తిరంజని; 7.00 తె. వా: 7.15 వి. వలె; 7.45 సంకీర్తనం; 8.00 హిం. వా: 8.15 అం. వా: 8.30 యువభారతి; 9.00 వి. వలె; 9.30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నత పాఠశాలలకు; 12.05 ప్రసారసమాప్తి.

12.20 హిందీ పాఠము; 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 వనితావాణి; 1.30 అం. వా: 1.40 చిత్రసీమ; 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన, లలిత సంగీతం; 2.10 ఉన్నత పాఠశాలలకు; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 ప్రసార విశేషాలు; 6.00 అం. వా: 6.05 ప్రాంతీయ వార్తలు; 6.15 ఉ. వా: (హైదరాబాద్ - కడప మాత్రమే); 6.25 వ్యవసాయదారులకు వార్తాప్రసారం; 6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి; 7.00 తె. వా: 7.15 విద్యవసరం; 7.30 లలితసంగీతం; 7.45 వి. వలె; 8.15 వరి ఉపఉత్పత్తులు; 8.30 మీరుకోరిన; 8.45 హిం. వా. (కడప - విశాఖపట్టణాలు మాత్రము); 9.00 అం. వా: 9.15 భారత్ భారతి; 9.30 వి. వలె; 10.30 అం. వా: 10.35 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సైకిళ్లు)

సా॥ 5.55 నుండి రాత్రి 10.35 వరకు

శనివారములు మాత్రము

సా॥ 5.55 నుండి రా॥ 11.05 వరకు

విశాఖపట్నం

322.8 మీ. (930 కిలో సైకిళ్లు)

సా॥ 5.55 నుండి రాత్రి 10.35 వరకు.

హైదరాబాద్ (బి)

217.4 మీ. (1380 కిలో సైకిళ్లు)

ఉదయం: 6.30 వందేమాతరం; 6.40 అం. వా: 6.45 సుగం సంగీత్; 7.00 విమలా వెంకట్‌రావ్ దేశపాండే, అయార్; 7.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 2.00 ఎల్. రాయన్న, క్లారినెట్; 2.10 ఉ. వా: 2.20 ఎల్. రాయన్న, క్లారినెట్; 2.30 స్త్రీల కార్యక్రమము (హిందీ); 3.00 ప్రసారసమాప్తి.

రాత్రి: 8.00 ప్రవచనం, (హిందీ); 8.15 రేడియోన్యూసరీల్; 8.25 ఎల్. రాయన్న, క్లారినెట్; 8.45 హిం. వా: 9.00 చిత్రపట సీ: 9.15 ఉ. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమము; 10.00 విమలా వెంకట్‌రావ్ దేశపాండే, అయార్; 10.30 జన గణ మన, ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సైకిళ్లు)

ఉదయం: 6.55 వందేమాతరం, మంగళధ్వని; 7.00 తె. వా: 7.15 సంగీతమంజరి; 7.30 వాద్యసంగీతం; 8.00 హిం. వా. 8.15 అం; వా: 8.30 ప్రసారసమాప్తి.

211.3 (1420 కిలో సైకిళ్లు)

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్య సంగీతం; 1.30 అం. వా: 1.40 వాద్యగోష్ఠి; 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1420 కిలో సైకిళ్లు)

సాయంత్రం: 5.30 పాశ్చాత్య సంగీతం; 6.00 అం. వా: 6.05 కార్యక్రమవివరణ; 6.15 వాద్య సంగీతం; 6.30 తెలుగు సాహిత్యాభివృద్ధి - ప్రసంగం; 7.00 తె. వా: 7.15 చిత్రగానం; 7.45 టి. కె. వెంకట్రామన్ - గాత్రం; 8.15 రేడియో న్యూసరీల్; 8.25 ఇతరప్రాంతసంగీతం; 8.35 ఈరోజు సార్లమెంటులో; 8.45 హిం. వా: 9.00 అం. వా: 9.15 స్పాట్‌లైట్; 9.30 పాశ్చాత్యసంగీతం; 10.30 అం. వా: 10.35 వాతావరణ సూచన, జన గణ మన - ప్రసార సమాప్తి.

వ్యవసాయదారుల గళం

ముందుచూపుగల రైతు



అగ్రిపెట్టెలో పరిశ్రమనుండి వ్యవసాయరంగంలోకి దూసుకు శ్రీ ఐ. ఏ. మాధవన్ నాయర్. ఓటలాడ (కేరళ)కో ఇవు దరిని వ్యవసాయ క్షేత్రం ఎన్నో కొంగొత్త విధానాలు, సాధనాలకు పుట్టిల్లు ఖుంది.

ఆయన పొలం రెండు గుట్టల నడుమ వున్నది. ఆ గుట్టలను కలుపుతూ, భూగర్భంలో, 18 మీటర్ల దిగువన నీరు పడేటట్టు పొరదాళ, ఒక ఆనకట్టను నిర్మించాడు శ్రీ నాయర్. దీని దర్శనం అని అతడి పొలంలో సంవత్సరం పొడవునా నీరుంటుంది. (మొదటి చిత్రం చూడండి.)

—కవివర్మ

ఈ 230 మీటర్ల ఆనకట్టనిర్మాణానికి అయిన రూ. 25,000 ఖర్చు పెట్టాడు ఆ ఆనకట్ట వలన కలిగే లాభాలను బట్టి చూస్తే ఇదేమంత పెద్దపెట్టుబడి కాదంటాడాయన.

శ్రీ నాయర్ వ్యవసాయాన్ని పారిశ్రామిక దృష్టితో చూస్తాడు. వరిని గనుక రోజూ నాటి రోజూ కోయగలిగితే ఎన్నో వ్యవసాయ పరిశ్రమలు నెలకొల్పవచ్చు నన్నది ఆయన అభిప్రాయం. ఆయన ఇట్లా ఏడాది పొడవునా వరిపైరు నాటడం, కోయడం చేస్తున్నాడు. ఎండు గడ్డి గుజ్జు కార్బానా, తవుడు నూనె కార్బానా, దీన్నుంచి మిలు వంటి పరిశ్రమలకు దోహదం అవిస్తుంది.

తైవాన్ ఐ. ఆర్. 8, కల్చర్ 28, ఐ. ఆర్. 160, ఏ. టి. బి. 8 ఇట్లా శ్రీ నాయర్ క్రొత్త రకా లన్నిటిని పెంచి చూశాడు. కాని అన్నిటికన్నా తమప్రాంతానికి ఐ.ఆర్ 255వరి సరియైనదనిఆయన అభిప్రాయం. దీనికి హెక్టానుకు 45.57 కిలోల నత్రజని సరిపోతుంది. కలకలలాడే ఆయన ఐ. ఆర్-255 పైరు (రెండవచిత్రం చూడండి. శ్రీనాయర్ వున్నాడు) ను చూచిన కేరళ రైతులూనూ నుండి 15 మెట్రిక్ విత్తనాలు తీసుకువెళ్ళారు. ఆయన వరి రూపు సంకరానికి కృషి చేస్తున్నాడు.

"నాకు మొక్కలను గడితో కట్టలు కట్టండి పొలంలో నాకు తూర్పు పశ్చిమాలుగా. వసంతలో, ఒక వృక్షం సాయంతో నాటకం మంచిది. నాకు పీకిన రోజునే నాటాలి. నీరు విరిచే పొలాల్లో నీరు నడవడానికి కాలవలు త్రవ్వాలి. (ఆయన భూగర్భ డామ్ కింద ఇట్లాంటి ఎర్పాటుంది) రైతుల్లో దాన్యాల నూర్పుంది" అన్నది స్వానుభవంమీద శ్రీ నాయరిచ్చే సలహాలు. ఆయన పొలాన్ని చూసి ఒక అంతర్జాతీయ వరి నిపుణుడు ఇదొక విత్త వరి పరిశోధన క్షేత్రం! అన్నాడు!! [ఎస్.ఐ.యు.]

ఐ.ఎన్.3924జొన్నవంగడము

అహోరవంటలలో వరి తరువాత జొన్న గాను, ఎండాకాలపు పంటగా (జనవరి 4 వ వారము నుండి ఏప్రిల్ ఆఖరువారం) నీటి పారుదల క్రింద సేద్యము చేయవచ్చును. డెల్టా ప్రాంతాలలో వరి మొదటి పంట కోసిన త

విశాలాంధ్ర

1970 ఆగస్టు 10 సోమవారం

డి. యం. కె. దమనకాండ

భూ పోరాటంలో పాల్గొనవున్న 3 వేల మంది కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలను, నాయకులను నిర్బంధించిన డి. యం. కె. ప్రభుత్వ దమనకాండను తీవ్రంగా గర్హించుతున్నాము.

భూ సమస్య ప్రజాతంత్ర విప్లవంలో అంతర్భాగం. ఇరువదేండ్లుగా చేసిన వాగ్దానాలను అమలుజరపని కాంగ్రెసు నాయకత్వ దుష్ట విధానాల ఫలితంగా పేరుకుపోయిన సమస్య.

ఈ సమస్య పరిష్కరించేందుకు, గ్రామ సీమలలోని భూస్వామ్య వర్గాల భూ దురాక్రమణలను ప్రతిఘటించేందుకు ఉద్దేశితమైంది భూ పోరాటం.

ప్రజా సమస్యల పట్ల సానుభూతి, అవగాహన గలిగిన ఏ పార్టీ కూడా దీనిని శాంతి భద్రతల సమస్యగా చూడజాలదు. పేద ప్రజలపార్టీగా ప్రకటించుకుని, ఆ ప్రాతిపదికపై కాంగ్రెసును ఓడించి, గద్దె నెక్కిన డి. యం. కె. ఈ మౌలిక విషయాన్ని విస్మరిస్తున్నది. తన వాగ్దానాలకు తానే ద్రోహం చేస్తున్నది.

ప్రభుత్వమే భూస్వాముల ఆక్రమణలోని భూములను తిరిగి తీసుకుని పేదలకు పంచదలచుకున్నపుడు ఈ పోరాటం అనవసరమంటూ శ్రీ కరుణానిధి ప్రకటించటం ఆశ్చర్యకరం. తాము అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళు కావస్తున్నా బిర్లా భుక్తం చేసుకున్న 30 వేల ఎకరాలలో సెంటుపొలం ముట్టుకోని మంత్రివర్యులు ఈ దుష్ప్రచారానికీ, దమనకాండకూ పూనుకోవటం విడ్డూరంగా వుంది.

డి. యం. కె. ప్రభుత్వ దమనకాండను ప్రజా తంత్ర వాదులంతా ఖండించాలని కోరుతున్నాము.

రెండు శుభ వార్తలు

ఒకే రోజున రెండు శుభ వార్తలు వెలువడ్డాయి, పశ్చిమాసియాలో తాత్కాలిక కాల్పుల విరమణ ఒకటి, మాస్కో బాన్ ఒప్పందం రెండు.

అమెరికా శాంతి ప్రతిపాదనలను, ఈజిప్టు, ఇజ్రాయిల్‌లు రెండూ ఆమోదించటంతో, తాత్కాలిక కాల్పుల విరమణకు పూర్వరంగం ఏర్పడ్డది. ఐ. రా. స. మధ్యవర్తి గున్నార్ జారింగ్ తన కృషిని కొనసాగించవలసిందిగా నాలుగు అగ్ర రాజ్యాల ప్రతినిధులు తీర్మానం రూపంలో కోరారు. ట్రిపోలీలో ముగిసిన అరబ్ రాజ్యాల సభ శాంతిప్రతిపాదనలను ఆమోదించింది. ఈజిప్టు, జోర్డాన్- సిరియా, సూడాన్- లిబియాలు ఈ సభలో పాల్గొన్నాయి. ఇరాక్, అల్జీరియాలు మాత్రం హాజరు కాలేదు.

వీటన్నిటి ఫలితంగా మూడేండ్ల తరువాత, పశ్చిమాసియాలో, తాత్కాలికంగానే కావచ్చు, తుపాకిగుండ్ల వర్షం ఆగిపోయింది.

వివాదగ్రస్త అంశాలు ఇంకా అనేకం ఉన్నాయి. ఇజ్రాయిల్ సరిహద్దులు ఎలా ఉండాలనేది ముఖ్య సమస్య. యుద్ధాత్పూర్వపు సరిహద్దులకు ఇజ్రాయిల్ పరిమితంకావాలని అరబ్ రాజ్యాల వాదన. ఆ సరిహద్దులు తమకు తగు రక్షణ కల్పించటం లేదని ఇజ్రాయిల్ అభ్యంతరం.

జియోనిస్టు దురహంకారానికి ప్రాతినిధ్యం వహించే గాల్ పార్టీ, ఇజ్రాయల్ ప్రభుత్వం నుండి నిష్క్రమించింది. శాంతి ప్రతిపాదనలను వ్యతిరేకించే పాలస్తీనా గెరిల్లాలను, తన సహజ ధోరణిలో చైనా రెచ్చగొడుతున్నది.

ఏమైనప్పటికీ, సమస్య పరిష్కారానికి ఈనాడు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. అది జరిగిననాడు ఇజ్రాయిల్ అవతరణ నుండిఈనాటి వరకు- 22 ఏండ్లపాటు- ఆ ప్రాంతంలో ఏర్పడిన ఉద్రిక్తత తొలగిపోగలదు.

ఇదే విధంగా మాస్కో బాన్ ఒప్పందానికి విశేషప్రాధాన్యమున్నది.

ఇది బల ప్రయోగ విసర్జన ఒప్పందం. యూరప్ దేశాల భౌగోళిక సమగ్రతలను గౌరవించటం, ద్వైపాక్షిక సంబంధాలు కొనసాగించటం ఇందులోని ముఖ్యాంశాలు.

ఈ ఒప్పందానికి బాన్ ఆమోదించటం, శాంతి శక్తులకొక ఘన విజయం. పశ్చిమ యూరప్‌లో యుద్ధోన్మాద కుట్రల కొక ఓటమి.

సోషల్ డెమొక్రటిక్‌పార్టీకి చెందిన విల్లీ బ్రాండ్ పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ ఐన తర్వాత యుద్ధోన్మాద ధోరణినడలి వాస్తవ ప్రాతిపదికపై వ్యవహరించాలనే విధానాన్ని చేపట్టాడు. తూర్పు జర్మనిని దౌత్యరీత్యా గుర్తించక పోయినా, ఆచరణలో స్నేహపూర్వకంగా వ్యవహరించాలనేధోరణివ్యక్తమౌతోంది. సోవియట్‌తో సత్సంబంధాలకై ప్రయత్నం కనిపిస్తోంది.

ఈ ధోరణి ఫలితంగానే ఈ ఒప్పందం కుదిరింది.

ఈ ఒప్పందం ఫలితంగా, తూర్పు పశ్చిమ జర్మనీల మధ్య మరింతగా సత్సంబంధాలు ఏర్పడే అవకాశం ఉంది.

ఈ పరిణామం అంత సులభంగా జరుగుతుందని కాదు. పశ్చిమ జర్మనీలో ఫాసిస్టు శక్తులు బలంగానే ఉన్నాయి.

ఐనప్పటికీ, మాస్కో - బాన్ ఒప్పందం, పశ్చిమ యూరప్ రాజకీయాలలో ఒక గుణాత్మక మార్పుకు నాందికాగల సూచనలున్నాయి.

పోలీసు, భూస్వాముల దౌష్ట్యాలను ఎదిరించి పురోగమించే భూపోరాటం

భారత కమ్యూనిస్టు పార్టీ, అఖిల భారత కిసాన్ సభ, భారతీయ కేత్ మజూర్ యూనియన్‌ల సంయుక్త ఆధ్వర్యాన 1970 జూలై 1 వ తేదీన ప్రారంభించబడిన అఖిల భారత భూ పోరాటం ఒక చారిత్రాత్మక సంఘటన. గతంలో మన దేశంలో భారత కమ్యూనిస్టుపార్టీ, అఖిల భారత కిసాన్ సభల నాయకత్వాన భూమికోసం పేదరైతుల, వ్యవసాయ కార్మికుల విశేష పోరాటాలు అనేకం జరిగాయి. కాని వ్యవసాయ కార్మికులు, పేద రైతాంగం, అదివాసీ ప్రజల దేశవ్యాపితంగా భూముల ఆక్రమణకై జరిపిన తొలి అఖిల భారత పోరాటం ఇదే. కార్మికుల నేతృత్వాన తమకన్న పేద ప్రజాసీమం ఉత్సాహవంతంగా యీ భూ పోరాటాన్ని జరపడటం మరొక ప్రధానమైన అంశం. తొలిసారిగా, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల ఐక్యతను యీ పోరాటం ద్వారా అంకురార్పణ జరిగింది. మన దేశ ప్రజాస్వామిక ఉద్యమానికి మంది భవిష్యత్తు కలదనే ఆశాభావాన్ని యీ ఐక్యత సూచనప్రాయంగా తెలియజేస్తోంది.

కొద్దికాలంలో, ఒక నెలరోజులలోనే యీ ఉద్యమం ఎన్నో విజయాలు సాధించింది. దేశం మొత్తంపైన ప్రభుత్వానికి చెందిన వివిధ తరగతుల భూమి సుమారు 1,30,000 ఎకరాలు (పశ్చిమ బెంగాల్‌లో ఆక్రమించిన నిరాశ్రయ భూములు కూడా యిందులో రాగమే) యిప్పటికి ఆక్రమించబడింది. ఈ భూములలో అత్యధిక భాగం భూములను దున్ని, విత్తనాలు కూడా చల్లారు. భూముల ఆక్రమణ, సాగుకార్యక్రమం అత్యధికంగా పురోగమిస్తోంది.

బీహారు ముందంజ

ఇదే విధంగా, బీహారులోని వివిధ ప్రాంతాల్లో మహాజన్‌లు, భూస్వాములు పట్ట నిరాటంకంగా ఆక్రమించిన అదివాసీ ప్రజల భూములను అదివాసీ ప్రజలు తిరిగి ఆక్రమిస్తున్నారు.

పేద రైతులకు, వ్యవసాయ కార్మికులకు పంచిపెట్టే పేరుతో దేశంలో తగినంత భూమిలేని భూస్వాములు, ఇనాం దారులు, పట్టాదారులు, రాష్ట్ర ప్రభుత్వాల్లో పరిధి బయటికి చేస్తూ వచ్చిన అడ్డదారి ప్రయత్నాన్ని పూర్తిగా బద్దలుచేసి చేయటంలో యీ కార్యక్రమం విజయవంతమైంది. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి, ప్రభుత్వ భూములను వెంటనే పంపిణీ చేస్తామని, భూరహిత నమితి పట్టాలను అమలు జరుపుతామని, ప్రకటనలు చేస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో భూ పోరాటం జరుగుతున్నకొద్దీ, ప్రభుత్వ భూములు ఆక్రమించినవారికి, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టాలు యిస్తున్నాయి. ప్రజాస్వామ్యం ప్రభావం కారణంగా, పశ్చిమ బెంగాల్, బీహార్ వంటి రాష్ట్ర సమర్థవాలు అభివృద్ధికర పద్ధతుల్లో భూసంస్కరణ పట్టాల సవరణకు కొన్ని చట్టబద్ధచర్యలు తీసుకున్నాయి. తమిళనాడులో డి. యం. కె. ప్రభుత్వం భూపోరాటాన్ని బలవంతంగా అణచివేస్తానని ముందుగా బెదిరించినా, దక్షిణార్కాట్ జిల్లా గల చెరకు తోటలకు, గోదాములకు యిచ్చిన మినహాయింపులను రద్దు చేస్తానని ప్రకటించవలసి వచ్చింది. పై మినహాయింపుల పేరుతో భూస్వాములు వేలాది ఎకరాల భూములను దాచిపెట్టుకున్నారు. ప్రభుత్వ విశేష స్థలాలలో నివసించే లక్షలాది పేద ప్రజల పీడకు ప్రభుత్వం త్వరిత గతిని అవస్థలపై పట్టాలు యిస్తోంది. అంటేకాక 123 మంది బడా భూస్వాములు భూదానం ప్రకటించి, అధ్యక్ష భవిష్యత్తులో వారి భూదానమను గరిష్ట పరిమితి చట్టాన్ని ఎత్తివేయమనింది.

దేశవ్యాపితంగా 52 క్షేత్రాల ఆక్రమణ

కేరళ ఐక్యసంఘాన ప్రభుత్వంలో వామపక్ష ప్రజాస్వామ్య ప్రభుత్వాలు అధికారంలోకివచ్చినపుడు మాత్రమే అత్యవసరమైన భూ గుత్తనరిమితిచట్టాన్ని

శ్రీ చంద్ర రాజేశ్వరరావు

(భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి)

చేయగలమ్నారా. భూమిలేని పేదవారికు భూములు లభించేటట్లు చేస్తారనేటంతం వాస్తవం. అయినప్పటికీ భూ పోరాట ఉద్యమాన్ని కొనసాగించినట్లయితే భూమిలేని పేదవారు ప్రభుత్వభూములను సంపాదించుకోగలుగుతారు. పట్టాపద్ధతిలో ఆక్రమించుకోగలుగుతారు. ఇదివరకు తమహయాములను అదివాసీప్రజలు తిరిగివసాదించుకోగలుగుతారు. ఇంతేకాక రాష్ట్ర ప్రభుత్వాలు భూముల గరిష్ట పరిమితి చట్టాలను అమ్యుదయకర పద్ధతిలో తప్పనిసరిగా సవరించుకోవలసివస్తుంది.

పేదమిరాసీదారు స్వంతకమతాలు కలవారు పెద్ద వ్యవసాయక్షేత్రాల ఆక్రమణ, భూముల ఆక్రమణ పోరాటాన్ని చురుకుగా కొనసాగించినట్లయితే భూమిలేని పేదవారు ప్రభుత్వభూములను సంపాదించుకోగలుగుతారు. పట్టాపద్ధతిలో ఆక్రమించుకోగలుగుతారు. ఇదివరకు తమహయాములను అదివాసీప్రజలు తిరిగివసాదించుకోగలుగుతారు. ఇంతేకాక రాష్ట్ర ప్రభుత్వాలు భూముల గరిష్ట పరిమితి చట్టాలను అమ్యుదయకర పద్ధతిలో తప్పనిసరిగా సవరించుకోవలసివస్తుంది.

పేదమిరాసీదారు స్వంతకమతాలు కలవారు పెద్ద వ్యవసాయక్షేత్రాల ఆక్రమణ, భూముల ఆక్రమణ పోరాటాన్ని చురుకుగా కొనసాగించినట్లయితే భూమిలేని పేదవారు ప్రభుత్వభూములను సంపాదించుకోగలుగుతారు. పట్టాపద్ధతిలో ఆక్రమించుకోగలుగుతారు. ప్రభుత్వ విశేష స్థలాలలో నివసించే లక్షలాది పేద ప్రజల పీడకు ప్రభుత్వం త్వరిత గతిని అవస్థలపై పట్టాలు యిస్తోంది. అంటేకాక 123 మంది బడా భూస్వాములు భూదానం ప్రకటించి, అధ్యక్ష భవిష్యత్తులో వారి భూదానమను గరిష్ట పరిమితి చట్టాన్ని ఎత్తివేయమనింది.

దేశవ్యాపితంగా 52 క్షేత్రాల ఆక్రమణ

కేరళ ఐక్యసంఘాన ప్రభుత్వంలో వామపక్ష ప్రజాస్వామ్య ప్రభుత్వాలు అధికారంలోకివచ్చినపుడు మాత్రమే అత్యవసరమైన భూ గుత్తనరిమితిచట్టాన్ని

వ్యవసాయక్షేత్ర ఆక్రమణను భారత కమ్యూనిస్టు పార్టీ చైర్మన్ శ్రీ ఎస్. ఎ. డాంగే నాయకత్వం వహిస్తాడు. మధ్యప్రదేశ్‌లో అమ్లేయిలోని బిర్లా వ్యవసాయ క్షేత్ర ఆక్రమణకు పార్లమెంటులో కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా నాయకత్వం వహిస్తాడు. ఇతర రాష్ట్రాలలోని వివిధ భూస్వాముల వ్యవసాయ క్షేత్రాల ఆక్రమణకు యీ క్రింది నాయకులు నాయకత్వం వహిస్తారు. తమిళనాడులో శ్రీ యస్. కె. కృష్ణన్, బీహార్‌లో శ్రీ యోగేంద్ర శర్మ, పంజాబ్‌లో శ్రీ అవతార్‌సింగ్ మక్‌హోత్రా, పశ్చిమ బెంగాల్‌లో శ్రీ భవానీసేన్, బీహార్‌లో శ్రీ ఎమ్. ఎ. అహమ్మద్ నాయకత్వం వహిస్తారు.

భూస్వాములు, వారిని బలపరచే అధికార్ధ పక్షాలు చేసిన ముమ్మరమైన కుట్రలు లేని భూమిలేని పేదల ఉద్యమాన్ని అణచివేసేందుకు వారు సర్వప్రయత్నాలు చేస్తున్నారు. జనసంఘ్, సంయుక్త సోషలిస్టు, స్వతంత్ర పార్టీలు "కమ్యూనిస్టుల ప్రమాదాన్ని" గురించి ప్రచారం చేస్తున్నాయి. కాంగ్రెస్ప్రభుత్వ పక్షం వేసిన యీ ఉద్యమాన్ని అణచివేయ వలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేస్తున్నారు.

భూస్వాముల కుట్రలు

కమ్యూనిస్టు పార్టీలను నిషేధించవలసిందిగా కోరుతున్నారు. భూస్వాములంతా సంఘటితమై, భూమిలేని పేదలపై దాడి చేయవలసిందిగా ఆ పార్టీలు ఉద్బోధిస్తున్నాయి. రైతులు, వ్యవసాయ కార్మికులు భూములను, కొద్దిపాటి ఆస్తులను కూడ లాగివేయబడుతున్నారని వారు దెప్పి పొడుస్తున్నారు. ఆ విధంగా ప్రజల్ని వారు బెదిరిస్తున్నారు. బీహార్, పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్‌లలో భూస్వాములు తుపాకులతోను, తమ గూండాలతోను, యుద్ధసన్నద్ధులై వస్తున్నారు. అభివృద్ధివిరోధకమైన రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం గానే భూస్వాములు, అభివృద్ధి విరోధక పార్టీల 'కొమ్ము' కాస్తున్నాయి. ఇప్పటికన్నదే భూస్వాములు, పోలీసుల తుపాకులకు 12 మంది పేదలు బలి అయారు. శాంతి భద్రతల రక్షణను పూనుకుంటే రాష్ట్ర ప్రభుత్వాలు భూస్వాములు తుపాకులను స్వాధీనం చేసుకుని, లైసెన్సులను రద్దు చేయడం అవసరం. భూస్వాములు బెదిరిస్తూ, హింసకాలను, పోలీసు విన్యాసాన్ని లెక్కచేయకుండా, భూ పోరాటం ముందుకుపోవడం ఒక శుభసూచన.

ఇటీవల మాస్కోలో జరిగిన రాజకీయ సదస్సు రాజకీయ వాతావరణంలో అతివాదానికి బలికావడానికి తగ్గ వాతావరణ మొక్కటి వ్యవసాయంపై ఆధారపడి జీవించే ప్రజల, పేద

(మిగతా 3వ పేజీలో)

విద్యార్థి ఫెడరేషన్ అభ్యర్థుల ఎన్నిక

కౌడిపల్లి స్కూలు విద్యార్థి సంఘ ఎన్నికలలో

కౌడిపల్లి, ఆగస్టు 8

మెదక్‌జిల్లా, నర్సాపూర్ తాలూకా కౌడిపల్లి గ్రామ ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘానికి 1970-71 సంవత్సరానికి జూలై 24 వ తేదీన జరిగిన ఎన్నికలలో విద్యార్థి ఫెడరేషన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.

అధ్యక్షులుగా శ్రీ సి. హెచ్. దుర్గయ్య, కార్యదర్శిగా శ్రీ కె. పరాంకుశుడ్డి, సహాయ కార్యదర్శులుగా క్రీడాశాఖకు శ్రీయుతులు కె.సంగయ్య, కె.శంకర్, డి రామమోహన్, సాంస్కృతిక శాఖకు శ్రీ ఎ. కృష్ణమూర్తి, గ్రంథాలయ శాఖకు శ్రీ ఎం. పుండరీకం, సభ్యులుగా శ్రీయుతులు ఆర్. వెంకటేశం, ఇ. నర్సింహులు, ఆర్.నాగేంద్రం,అంజయ్య సి. నర్సింహులు ఎన్నికయ్యారు.



ఇటీవల జరిగిన కామన్వెల్త్ క్రీడలలో స్వర్ణ, రజత పతకాలు గెల్చుకున్న భారతీయ కుస్తీలీగ సభ్యులను ఈ నెల 5 న ప్రధాన మంత్రి తన నివాసానికి పిలిపించారు.

ఈ చిత్రంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతోపాటు కుస్తీలీగ సభ్యులు. ఇతరులున్నారు.

సిండికేట్ గార్కికి రాజీనామా

గుంటూరు, ఆగస్టు 9

గుంటూరుజిల్లా సిండికేట్ కార్యవర్గ సభ్యుడు శ్రీ టి. కృష్ణమూర్తి జిల్లాకార్యవర్గ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు.

స్వతంత్ర, జనసంఘపార్టీలతో సిండికేట్ ఏర్పరచుకున్న ఫ్రంట్‌ను వ్యతిరేకిస్తూ తాను రాజీనామా యిస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.

చిలకలూరిపేట మున్సిపల్ ధనం దుర్వినియోగం

మూడేండ్లలో వచ్చిన రు. 15 లక్షల ఆదాయంలో ఖర్చుకాగా మిగిలిన రు. 7 లక్షలు ఏమైనట్లు ?

చిలకలూరిపేట, ఆగస్టు 9

గుంటూరుజిల్లా చిలకలూరిపేట మునిసిపల్ పరిపాలన ప్రారంభమైన 3 సంవత్సరాలలో సుమారు రు. 15 లక్షల ఆదాయం వచ్చింది, అందులో సుమారు రు. 5 లక్షల జీతాలకు, మరో 3 లక్షలకు ఏవో చిన్న చిన్న పనులకు మొత్తం రు. 8 లక్షల ఖర్చుకాగా మిగిలిన రు. 7 లక్షల అంతెల గారడీ మాత్రమేనని పట్టణ కమ్యూనిస్టు సమితి ఒక ప్రకటనలో పేర్కొన్నది.

ఇంకా ఆ ప్రకటనలో యిలా వుంది.

గణనవరం గ్రామపంచాయతీ ఇటుక మెషిను పోయించే నామినేషన్ పనుల పేరుతో ఎక్కువ భాగం దుబారా అయింది. ఈ నామినేషన్ పద్ధతిగం అటు పాలకులకు యిటు అధికారులకు లాభకారి బేరంగా తయారయింది.

ఒక్క సిమెంటు రోడ్డుగాని, కాలు రోడ్డుగాని ఎక్కడా వేయలేదు. పట్టణంలో ప్రజలు మడుగురోడ్లు కట్టించేందుకు ఇచ్చిన వున్న రోడ్లు పోతుంటే, చూస్తూ వూరుకున్నారు.

ఉదాహరణకు నర్సరావుపేట - చీరాల రోడ్డు (పక్కగానున్న రోడ్డి. కన్నారావు రోడ్డు పాక్కు (పక్కగల రేకులరోడ్డి. 2వ వార్డులో గల రేకుల రోడ్డి, 3వ వార్డులో రెండు తరి తెలరోడ్లు పోయాయి. ఈ విషయం మున్సిపల్ సమావేశంలో చర్చించాలని కమ్యూనిస్టుపార్టీ (పతినిధి శ్రీ మేకపోతులవెంకట్రావు రెండుసార్లు నోటీసుయిచ్చినా మున్సిపల్ పరిపాలనాధ్యక్షులు సమావేశంలో పెట్టలేదు. కారణం యేమిటో తోచదేమో.

ఎక్కడ చూచినా చెత్త, మురుగుదుతో పట్టణం చాలా అసహ్యంగా తయారైంది. సంవత్సరానికి రు. 6 లక్షల ఆదాయం వస్తున్న సుమారు 3 నెలల క్రితం బిల్లు కలెక్టరు పద్దతుండి రు. 60 వేలు అప్పుతీర్చాలి. అందులోనుండి 7 మెటల్ రోడ్లు, 11 గ్రావెల్‌రోడ్లు వేయించారు. ఈ రోడ్లకు రు. 42 వేలు ఖర్చుఅయ్యాయని చెప్పుకున్నారు. ఈ 18 రోడ్లు కూడా నామినేషన్ మీద యిచ్చినవే.

న్యాయంగా ఈ రోడ్లకు రు 20 వేలు కన్నా ఎక్కువ కావని చెప్పుకోవటమున్నారు. ఇలా మున్సిపల్‌ధనం దుర్వినియోగం అవుతుంటే చూస్తూ వూరుకోక, పట్టణ (పజలంతా ఈ విషయమై ఆలోచించవలసిందిగా పట్టణ కమ్యూనిస్టుసమితి విజ్ఞప్తి చేసింది.

బందరులో నాటికల పోటీలు

బందరు, ఆగస్టు 8

స్థానిక శ్రీ గణేష్ నాటక కళాసమితి ఆధ్వర్యాన పెద్దపెంకు 4 వ తేదీ నుండి ప్రారంభంకానున్న సాంఘిక నాటకం పోటీలకు దరఖాస్తులు కోరుతున్నాయి.

గెలుపొందిన సమూహాలకు వెండి షీల్డులతోపాటు మొదటి బహుమతి రు. 216 లు, రెండవ బహుమతి రు. 116 లు నగదు రూపంలో ఇవ్వబడును.

దరఖాస్తులు కార్యదర్శి గణేష్. నాటక కళా సమితి, పాత్రుని రోడ్, బందరుకు పంపవలెను.

పద్మశ్రీ ఆర్ట్స్ అసోసియేషన్

చిరుతానూరులో

చిరుతానూరు, ఆగస్టు 8

చిత్తూరుజిల్లా, చిరుతానూరు గ్రామంలో పద్మశ్రీ ఆర్ట్స్ అసోసియేషన్ ఇటీవల స్థాపించబడింది.

అసోసియేషన్ అధ్యక్షులుగా శ్రీ ఇ. శ్రీరాములురెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ కె.ఆర్. కె. రెడ్డి, కార్యదర్శిగా శ్రీ సి. మురళీ మోహన్, సహాయకార్యదర్శిగా శ్రీ సి. లక్ష్మణ్, కోశాధికారిగా శ్రీ ఎం. జి. భట్టాచార్యులు, మరో 10 మంది కార్యవర్గ సభ్యులతో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

పొనగంటి గాంధీ బహిష్కరణ

పిఠాపురం, ఆగస్టు 8

కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు, పిఠాపురం తాలూకాకు తుపానుమిల్లి సర్పంచ్ శ్రీ పొనగంటి గాంధీ జూలై 18 న జరిగిన ఎంపీటీ సమితి ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీ పరిష్కారం తంగకరంగా ప్రవర్తించినందుకు ఆయనను పార్టీ సభ్యత్వంనుండి తొలగిస్తూ తాలూకాకమ్యూనిస్టు సమితి తీర్మానించింది.

మ్యునిసిపల్ టీచర్ల జీతాల బట్వాడాలో విపరీత ఆలస్యం

మహాశయా!

రాష్ట్రంలో గల మ్యునిసిపాల్టీల ఆర్థిక పరిస్థితులు సరిగా లేనందున గత సంవత్సరం నిబంధనలకు జీతాలు చెల్లించడం ఆలస్యం జరిగింది. దీనికి ప్రతిఫలంగా ఉపాధ్యాయులు అయ్యారు.

ఈ సంవత్సరంకూడా అదే పరిస్థితి లేర్పడుతున్నట్లు మ్యునిసిపల్ అధికారులు చెప్పుతున్నారు. మార్చినుండి వేతనాలు పెంచువలసిన యింకా మ్యునిసిపాల్టీలపై భారంపడింది.

ఈ సమస్యపరిష్కారంలో కానక మ్యునిసిపాల్టీల ఆర్థిక పరిస్థితులు గూర్చి దర్శించి కనీసం ప్రతినెలా సక్రమంగా జీతాలు చెల్లించడానికి జీతాలు యివ్వడం ఏర్పాట్లను ప్రభుత్వంచే కలుగజేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. యిందులకు ముఖ్యమంత్రి, పురపాలక శాఖ మాత్యులు, విద్యామంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మ్యునిసిపాల్టీల ఆర్థిక లేమికి ఉపాధ్యాయులు గురి కాకుండా చూడవలసిందిగాను, అవసరమైతే వారినెలా ప్రత్యేక గ్రాంటు మంజూరు చేయవలసిందిగా కోరుచున్నాను.

ఇట్లు,

కొండిన లక్ష్మి, ప్రధాన కార్యదర్శి,
పట్టణ (ప్రాథమికోపాధ్యాయ
ఫెడరేషన్, ఏలూరు.

"నాకు నక్సలైట్లతో సంబంధంలేదు"

మహాశయా!

భారత కమ్యూనిస్టు పార్టీలో పనిచేసినన్నాళ్ళు నైతికంగా నేను సత్యవంతుడనై వున్నాను. కమ్యూనిస్టు పార్టీ చీలిక అనంతరం కొంతకాలం యే పార్టీలోను సభ్యత్వంలేదు. 1968 నుండి తిరిగి భారత కమ్యూనిస్టుపార్టీ తిరువూరు తాలూకా సమితిసభ్యులుగావుండూ దాని కార్యకలాపాలతో మాత్రమే సంబంధం కలిగి వున్నాను.

పెద్దవరం గ్రామ పంచాయతీ సంవత్సరం పండ్రెండు వేలకు భూమి లభించే విధంగా కృషిచేయటం జరిగింది. భూస్వాములు అక్రమించిన పంచాయతీ భూములను పేదలకు పంచేందుకు తీసుకున్న తర్మాలు కొందరుమంది స్వార్థపరులకు కంటకంగా వుంది. తిరువూరు పంచాయతీ సమితి నాయకులు పంచాయతీ నిర్ణయాలను కాదుమాదుచేసి తమకు ఇష్టులైనవారికి భూమి దక్కేటట్లు చేసిన ప్రయత్నాలను ప్రతిఘటిస్తూ వచ్చాను. అంతేగాక గత పంచాయతీ ఎన్నికలలో వారిని అనుసరించడంకు సమితి అధికార గ్రూపు కక్షతో వున్నారు.

జూలై 30వ తేదీన పెద్దవరం గ్రామంలో పైవేట్ మాదిరిగా నెం రోజుల నుండి వుంటున్న(వరాయి గ్రామస్తుడు)వ్యక్తిని నక్సలైటుఅనేపేరుతో స్పెషల్ బ్రాంచివారు అరెస్టు చేశారు. యీ దాడిలో తిరువూరు పంచాయతీ సమితి క్లర్కు వి. మాదవరావు పోలీసు వెంట వున్నాడు.

నక్సలైటు వుద్యమంతోగాని, కార్యక్రమాలతో కాని నాకు ఎట్టి సంబంధము లేదు.

పెద్దవరం గ్రామపంచాయతీ రిజర్వుసీటు ఎన్నిక జరుగబోతున్నది. గ్రామంలో భూస్వాములు, పై ఎన్నికదృష్ట్యాను బంగారు భూముల పంపకంలో నేను తీసుకున్న వాగ్రహంపట్ట, సమితి ప్రెసిడెంటు ప్రాపకంతో నన్ను యేదోరకంగా నక్సలైట్ గాడవల్లో యిరికించుటకు తప్పుడు రిపోర్టులు యిస్తున్నట్లుగా తెలుస్తూంది.

ఇట్లు,

నృసింహాద్రి శ్రీనివాసరావు, కార్యదర్శి,
గ్రామ కమ్యూనిస్టుపార్టీ శాఖ, పెద్దవరం.

పుల్లేటికుర్రు తుపాను బాధితుల సాయం కాజేత

మహాశయా!

కొనసీమలో గత సంవత్సరం నవంబరులో వచ్చిన గాలివాన వల్ల నష్టపడిన కారణంగా పేద ప్రజలకు పంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం వారు యిచ్చిన పుల్లేటికుర్రుకు 10 బస్తాల ధాన్యం వంపారు.

వాటిని పంచిపెట్టుటకు పంచాయితీసభ్యుల నుండి జాబితాలు తయారు చేసి పంపమని పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ద్వారా కోరారు. అడేవిధంగా మేము జాబితాలు తయారుచేసి పంపాం. కాని మేము తయారు చేసి పంపిన జాబితాలు వెనక్కు పెట్టి, పంచాయితీ రెవిన్యూ ఇన్‌స్పెక్టరు, గ్రామకరణం కుమ్మక్కై వారిష్టంవచ్చిన వారికి కొంతమంది మిగతాది గ్రామకరణం గ్రామ నౌకర్లు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ జాబితాలు.

ఇది తెలిసిన కొందరు సభ్యులు రాయదారంపెట్టి అరుగారా మిగిలినవారికి కొంత వారికి ఇచ్చి పంపుకోమన్నారు. అపై మిగిలిన బియ్యాన్ని రెవిన్యూఇన్‌స్పెక్టర్, గ్రామకరణం తమ సొంతానికి వినియోగించుకొన్నారు. ఇలాంటి అవినీతిపరులైన అధికారులనుండి (పజలను రక్షించవలసిందిగా కోరుతున్నాను.

ఇట్లు,

వక్కలంక భీమేశ్వరశర్మ,
గ్రామ పంచాయతీ సభ్యుడు,
పుల్లేటికుర్రు.

కాంటినెంటల్ డైలిక్విడ్స్ కంపెనీ

మేనేజిమెంటు చట్ట వ్యతిరేక చర్యలు

(విశాలాంధ్ర విలేకరి)

గూడూరు, ఆగస్టు 9

నెల్లూరు జిల్లా గూడూరు సమీపంలోని గోనసీపురం వద్దనున్న కాంటినెంటల్ డైలిక్విడ్స్ కంపెనీలో పనిచేయు కార్మికులకు (పభుత్వం కలిగించిన కనీస సౌకర్యాలు, నెలపుడు అమలుజరపక నైపుణ్యం కలిగినవారికి, నైపుణ్యం లేనివారికి రు. 45 లు మాత్రమే జీతం చెల్లిస్తున్నారు.

3 మాసాల క్రిందట రు. 5 లు మాత్రం పెంచారు. ఈ కంపెనీలో పనిచేస్తున్న 300 మంది కార్మికులలో 100 మందిని మాత్రమే పర్మనెంటు చేసి మిగతా 200మందిని తాత్కాలిక పనివారిగానే పని చేయిస్తూ ఎలాంటి సౌకర్యాలు కల్గించడం లేదు. బోనస్ సంవత్సరంలో (పతి కార్మికునికీ 2 3 తెల్లకాగితాలపై సంతకాలు, వేలిముద్రలు కూడా చేయించుకుంటారు. అంటే ఎవో మోసం ముందని కార్మికులు కాగితాలపై సంతకాలు చేయటం మానివేశారు. కాని గతంలోవున్న కాగితాలు చూపించి మేనేజిమెంటువారు వ్యతిరేకంగా నడుచుకొనే వారిని తొలగిస్తామని భయపెడ్తున్నారు.

మేనేజిమెంటు చెప్పిన (పకారం దొంగ లెక్కలు, దొంగపిష్టర్లు (వాయించడం కంపెనీ గుమస్తా శ్రీ సింగ్‌నాటి రామచంద్రయ్యను గత సంవత్సరం జనవరిలో నిలిపివేశారు.

తాత్కాలిక పనివారుగా పుంచేందుకు తంతు

1970 మే నెలలో 5.6 సంవత్సరాల సర్వీసు కలిగిన 150 మంది కార్మికులను ఈ కంపెనీలో నిలిపివేస్తూ, అదే మేనేజిమెంటుకు సంబంధించిన గూడూరు మైనా ప్యాక్టరీకి మార్చుచేయుచూ కొత్తగా వనలో చేరినట్లు రికార్డులు సృష్టించారు. వారిలో 30 మందికి మాత్రం రిక్రూట్‌మెంటు పరిపాటిగా కొద్దిగా అయ్యారు.

ఈ పరిస్థితుల్లో కొందరు కార్మికుల్లో సంఘచైతన్యం కలిగి సంఘ సభ్యులుగానే తమకు జరిగే అన్యాయాలను వ్యతిరేకించాలని, సౌకర్యాలు సాధించుకోవాలని అభిప్రాయపడ్డారు. దానిపై కంపెనీ యజమానులు శ్రీయుతులు పొన్నలూరు వీరరాఘవరెడ్డి, వనక్కుమార రెడ్డి కార్మికులను గ



గుడివాడ మహిళా కళాశాలకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

గుడివాడ, ఆగస్టు 9

నూతనంగా స్థాపింపబడిన స్థానిక మహిళా కళాశాలను ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు.

ఉత్సాహపూరిత వాతావరణంలో, పుర ప్రముఖుల సమక్షంలో యీ ప్రారంభోత్సవం జరిగింది.

కాలేజీ వివరాలు

గుడివాడలో నేడు ప్రారంభమయ్యే మహిళా కళాశాల స్థానిక విద్యార్థినులకు, చుట్టుప్రక్కల గ్రామాల విద్యార్థినుల దృష్టికు ఎంతో సహాయకారి కాగలదు.

గుడివాడలో ఒక స్త్రీల కళాశాలను స్థాపించాలని శ్రీ లింగం వీరభద్రయ్య 10 సంవత్సరాల క్రితం భావించారు. 1968 డిసెంబరులో కళాశాలకోసం ఒక కమిటీని ఏర్పాటు చేశారు. 11 ఎకరాల స్థలాన్ని కొని యీ సంస్థకు కేటాయించారు.

ప్రెసిడెంటుగా శ్రీ కొండవల్లి బ్రహ్మానందరెడ్డి, సెక్రటరీగా అల్లూరి రామయ్య వైస్ ప్రెసిడెంటుగా లింగం వెంకటకృష్ణయ్య కోశాధికారిగా డాక్టర్ ఏ. యల్. నరసింహారావు కొంతమంది ప్రముఖులతో ఒక కమిటీ ఏర్పరిచింది. ఈ కమిటీ దానివల్లను వసూలుచేసి భవనాలను నిర్మిస్తున్నారు.

కళాశాల భవనాలకు డ్రయింగేజీ కాల్వ ఒక ప్రక్క, మరొకవైపున గవర్నమెంట్ గోడౌన్సు, ఇంకొకవైపు సామ్రాజికోళ్ళ రోడ్డు, మరొక వైపున రైల్వేలైను వున్నాయి.

ఈ కళాశాలకు ప్రధాన పోషకులు శ్రీ కొండవల్లి జాతిరెడ్డిగారి కుమారుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి, రెండవదాత శ్రీ లింగం వీరభద్రయ్య, గన్నవరం కాలేజీ స్థాపకులు శ్రీ మేములపల్లి కోదండరామయ్య రీ వి కి దక్కని హాస్టలు వసతిని ఏర్పాటు చేస్తున్నారు.

కళాశాల భవనాల నిర్మాణానికి సుమారు ఆరు లక్షల రూపాయల వ్యయం అయింది. మరో ఎనిమిది లక్షలు అవుతుందని అంచనా.

కళాశాలలో ఇంటర్‌మీడియట్, డిగ్రీ క్లాసులకు కాలేజీకి వసతి హాస్టలు లేకపోవడం. హాస్టలు వసతులు అని కళ్యాణ భవనాలలోనే ఏర్పాటయ్యాయి. విద్యార్థినులకు అవసరమైన అట స్థలాల ఏర్పాట్లుకూడా జరుగుతున్నాయి.

కళాశాల ఇంటర్మీడియట్‌లో ఇంగ్లీషు తెలుగు, హిందీ, మాథమాటిక్స్, ఫిజికల్ సైన్సు, బయోలాజికల్ సైన్సెస్, జనరల్ మాథమాటిక్స్, హిస్టరీ, ఎకనామిక్స్, సివిక్స్, అడ్వాన్స్‌డ్ తెలుగు, కామర్స్, ఎకనామిక్స్ బోధిస్తారు.

బి. ఎ, డిగ్రీ తరగతులలో ఇంగ్లీషు, తెలుగు, హిందీ, హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటిక్స్ బోధిస్తారు.

బి. ఎస్‌సిలో ఇంగ్లీషు, తెలుగు, హిందీ, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీలను బోధిస్తారు.

కళాశాలకు చెందిన 11 ఎకరాల భూమి వేలరూపాయలు అయింది. వీటిలో ఎనిమిది ఎకరాలను మెరక చేయుటకు అరలక్ష ఖర్చయింది. క్లాసురూములు నున్న తరగతి లేబరేటరీలకు, కార్యాలయానికి మొత్తం ఆరులక్ష ఖర్చయింది. హాస్టల్ నిర్మాణానికి కంకు స్థాపనతోసహా మొత్తం మూడు అంతస్తుల భవనానికి, లెక్చరర్ హాల్స్ నిర్మాణానికి మూడు లక్షల 80 వేలు అయింది. లేబరేటరీల పరికరాలకు సుమారు 60 వేల రూపాయలవరకు అయింది. ఇప్పటికి మొత్తం ఆరు లక్షల 80 వేల రూపాయల వ్యయం అయ్యింది.

పదిమంది అధ్యాపకులతో, 125 మంది విద్యార్థినులతో ప్రారంభమవుతున్న ఈ కళాశాలకు ఆక్టింగ్ ప్రిన్సిపాల్‌గా శ్రీమతి కె. సత్యవతీదేవి వ్యవహరిస్తున్నారు.

గుడివాడలో ఇప్పటివరకు ఎన్.ఆర్.

కలకత్తాలో పోలీసు ఉన్నతాధికారుల సమావేశం

కలకత్తా, ఆగస్టు 9

పట్టణంలో శాంతిభద్రతలను సమీక్షించడానికి కలకత్తా పోలీసు అధికారులు నేడిక్కడ లాల్ బజార్‌లోని పోలీసుశాఖ ప్రధాన కార్యాలయంలో ఉన్నతాధికారుల సమావేశం జరిపారు.

కలకత్తా పోలీసుకమిషనర్, సరిహద్దు భద్రతా దళం డైరెక్టర్ జనరల్, ఇన్‌స్పెక్టర్ జనరల్, కేంద్ర రిజర్వుపోలీసు దళం డైరెక్టర్ జనరల్, ఇన్‌స్పెక్టర్ జనరల్ ప్రభృతులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

పట్టణంలోని శాంతిభద్రతలను సమీక్షించడం జరిగిందని అందుకు అవసరమైన చర్యలు తీసుకోబడుతున్నవని సమావేశానంతరం, కలకత్తా పోలీసు అడిషనల్ కమిషనర్ విలేకరులకు తెలియజేశారు.

భూఆక్రమణలు మతోన్మాదవ్యతిరేక పోరాటమే

న్యూఢిల్లీ, ఆగస్టు 8

మతోన్మాదానికి, గుత్తాధిపత్యానికి పెట్టనికోటలైన భూస్వామ్య శక్తులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ప్రారంభించిన భూఆక్రమణ పోరాటం మతానికి మతోన్మాద వ్యతిరేక పోరాటమని కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యులు శ్రీ ఎస్. జి. సర్దేశాయి నేడిక్కడ ఉద్ఘాటించారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా పార్లమెంటేరియన్ల సదస్సులో ఆయన ప్రసంగిస్తూ ఈ పోరాటాన్ని అణచివేసేందుకు వివిధ రాష్ట్రాలకు ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని తరచుగా తరగలున్నాయని అన్నారు.

మతోన్మాదులదాడి ముస్లిం లు ఒక్కరిపైననే కాదు. రైతాంగం, కమ్యూనిస్టులపై కూడా వారు దాడి చేస్తున్నారు. ఇది నూతన పరిణామం. వారికి వ్యతిరేకంగా సమైక్యమైన పోరాటం అవసరమని ఆయన ఉద్ఘాటించారు.

గుంటూరు విద్యార్థి సమ్మెకు శాసన సభ్యుల తోడ్పాటు

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, ఆగస్టు 8

ఏ. యు. ఏ. సీట్లు సంఖ్య హెచ్చించాలని కోరుతూ గుంటూరులో జె. కె. సి. కళాశాల, హిందూ కళాశాల, ఎ. సి. కళాశాల నుంచి రాత్రి కళాశాల విద్యార్థుల సమ్మె నేడు 3 వ రోజు కు ప్రవేశించింది కొనసాగింది.

రాత్రి కళాశాల విద్యార్థులకి వ తేదీ నుండి సమ్మెకు పాల్గొంటున్నారు.

కానసభ్యులు శ్రీయుతులు పేర్లోడి హనుమయ్య, కనక్కాయల అంకమ్మనాయుడు, జి. రామస్వామిరెడ్డి, శ్రీమతి భవన జయ, కానసభ్యులు సత్యులు శ్రీ కనపర్తి నాగయ్య విద్యార్థుల సమ్మెను బలపరుస్తూ ఏ. యు. ఏ. సీట్లు పెంచాలని కోరుతూ నేడు ముఖ్యమంత్రికి, డి. పి. ఐ. కి, ఆంధ్ర యూనివర్సిటీ వైస్‌ఛాన్సలరకు టెలిగ్రాంలు, మెమోరాండంలు పంపారు.

విద్యార్థి బహిష్కారాలరద్దుకమిటీ నాయకులు కూడా మెమోరాండంలు పంపారు.

హింసా కళాశాలలో సమ్మెను భగ్నం చేయడానికి ఆర్. యస్, యస్; జనసంఘ శక్తులు తీవ్ర ప్రయత్నాలుచేసి విఫలమైనవి.

పట్టణంలోని ఇతర ప్రముఖులను, మేధావులను బహిష్కారాలరద్దు కమిటీ ప్రతినిధులు కలుసుకొంటున్నారు.

బెంగాల్లో లక్షమంది బొగ్గు కార్మికులకు లే ఆఫ్ ప్రమాదం

అసన్‌సోల్, ఆగస్టు 8

పశ్చిమబెంగాల్‌లోని 181 కాలరీలో పనిచేస్తున్న లక్షమంది కార్మికులు ఆగస్టు 10వ తేదీనుండి లేఆఫ్ ఎదుర్కొనే ప్రమాదం ఉంది. ఈ కాలరీలకు గోమిమోవద్దనున్న పీబుడ్రువద్దాలు త్వరలో సరఫరా చేయక పోతేలు లేఆఫ్ తప్పక జరుగుతుందని బొగ్గు పరిశ్రమ వర్గాలు తెలిపాయి.

దీనివలన హజారీబాగ్, గిరిడిహ్, గోమియా వద్ద ఇండియన్ ఎక్స్‌ప్లోజివ్‌లోని 4 వేలమంది ఆగస్టు 1 వ తేదీ నుండి సమ్మె చేస్తున్నారు. తొలగించబడ్డ కార్మికులనిపిలిచి చేర్చుకోవాలని వీరి డిమాండ్.

శ్రీ కొయ్‌రాలా ఢిల్లీ పయనం

చికిత్స కోసం

న్యూఢిల్లీ, ఆగస్టు 8

నేపాల్ మాజీ ప్రధాని శ్రీ బి. పి. కొయ్‌రాలా వైద్యపరీక్ష నిమిత్తం నేడు ఢిల్లీకి బయలు దేరారు.

గత కొద్ది సంవత్సరాలుగా ఆయన కాన్సర్‌వ్యాధితో బాధపడుతున్నారు.

జ్వరమేకాని, ఇంగ్లాండులోకాని చికిత్స చేయించుకోవలసిందిగా వైద్యులు శ్రీ కొయ్‌రాలాకు సలహా ఇచ్చారు. అయితే నేపాల్ ప్రభుత్వం ఆయనకు పాస్‌పోర్టు నిచ్చేందుకు నిరాకరించింది.

8 సంవత్సరాలపాటు రాజీనామా ఖైదీగా జీవన అనుభవించిన తర్వాత 1968 లో ఆయనను విముక్తం చేశారు.

అప్పటినుంచి ఆయన జెనెవా, ఢిల్లీ, బొంబాయి పట్టణాలలో చికిత్స పొందుతూనే వున్నారు.

బోటు ప్రమాదంలో 6 గురుమునక

న్యూఢిల్లీ, ఆగస్టు 8

జమీనా పరస్పులో ఒక బోటు మునిగి పోయిన పరిణామంగా దానిలో ప్రయాణం చేస్తున్న వారిలో 6 గురు వ్యక్తులు మునిగి పోయారు. ఈ విషయాన్ని పి. టి. ఐ. ప్రకటించింది.

18 మంది ప్రయాణీకులను రక్షించారు. ఈ బోటు తుఫానులో చిక్కుకున్న పరిణామంగా సముద్రం ఒడ్డుకు 150 గజాల దూరంలో మునిగిపోయింది.

జనరల్ ఆస్పత్రిలో నక్సలైట్ ముద్దాయిల బైటాయింపు సమ్మె

గుంటూరు, ఆగస్టు 8

నర్సారావుపేట తాలూకా ఉందవరం భూస్వామి హత్యకేసులో నిందితులైన 16 మంది నక్సలైట్లు నేడు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి వైద్యపరీక్ష నిమిత్తం రాగా 1 వ ముద్దాయి క్రిమంచింటి వెంకట నర్సయ్య దగ్గరనే నెనంతో చెస్ట్ క్లినిక్ అసిస్టెంట్ డాక్టర్ రామచంద్రరావు అయిన్ని కొట్టారు.

అందుకు నిరసనగా ఆ 16 మంది వార్డు ఎక్కడానికి వ్యతిరేకించారు. డాక్టర్ క్షమాపణ చెప్పుకోవాలని ఉందవేవు బైటాయింపు సమ్మె జరిపారు

లక్నో యూనివర్సిటీ విద్యార్థి నాయకుల అరెస్టు

లక్నో, ఆగస్టు 7

లక్నో యూనివర్సిటీకి చెందిన 7 గురు విద్యార్థి నాయకులను నేడు పోలీసులు అరెస్టు చేశారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి. డి. చట్టాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు ప్రారంభించిన ఉద్యమం రెండవరోజు నేటికి రెండవ రోజూను చేరుకుంది.

నిన్న రాత్రివరకు ఎటువంటి దుస్సంఘటనలు జరగలేదని పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ యన్. యస్. సక్సేనా నేడు యు. యన్. ఐ. విలేకరితో చెప్పారు.

పి. డి. చట్టం: జగ్‌జీవన్‌రామ్ అభిప్రాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 8

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని ఎన్నడూ వినియోగించకూడదని ఉపయోగించవచ్చు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జగ్‌జీవన్‌రాం నేడిక్కడ చెప్పారు

కాంగ్రెస్ ప్రధాన భాగస్వామి అయిన్న ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులపై పి. డి. చట్టాన్ని ఉపయోగించడంపై వ్యాఖ్యానించడంలేదని కోరగా ఆయన పై విధంగా అన్నారు.

"అది పరిస్థితులపై ఆధారపడివుంటుంది. రాష్ట్రంలోని పరిస్థితులు నాకు తెలియవు" అన్నారు.

కమ్యూనిస్టుపార్టీ, ఎస్. ఎస్. పి, పి. ఎస్. పి లు ప్రారంభించిన భూ ఆక్రమణ పోరాటాన్ని వస్తాయిస్తూ తమ పార్టీ అటువంటి ఉద్యమాలను ఆమోదించదన్నారు. అని సమస్యలను పరిష్కరించవలసివున్నారు.

మిగులు భూములను స్వాధీనం చేసుకొని భూమిలేని పేదలకు పంపిణీ చేయవలసింది ప్రభుత్వమేనని అన్నారు. చట్టాన్ని ఎవరూ తమ చేతిలోకి తీసుకోరాదన్నారు.

తమ పార్టీ అధికారంలో వున్నప్పటికీ భూ సంస్కరణలు అమలు జరగలేదోనని అడుగుతున్న ఆందోళన అవసరమేనంటూ తన పార్టీ కార్యకర్తలకు గట్టిగా ఆదేశాలు నూడతనను అయన పునరుద్ఘాటించారు.

గరిష్ట పరిమితికి మించిపోయి వున్నవారికి మీ పార్టీ ఎన్నికల టికెట్టును తిరస్కరిస్తుందా అన్న ప్రశ్నకు జవాబిస్తూ, భూసంస్కరణల చట్టాలు వచ్చే ఎన్నికలలోపు అమలు జరగాలన్నారు.

భూసంస్కరణల అమలుకు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకుంటున్నాయన్నారు.

ఉత్తరమిల్లుల కాతియాన్ని సంపత్సరం పాటు నాయిదా వేయడంవల్ల ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం బొంబాయి కాంగ్రెసు తీర్మానాన్ని ఉల్లంఘించలేదని ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

ఆ తీర్మానం అమలుకు కాలపరిమితి విధించబడలేదని శ్రీ జగ్‌జీవన్‌రామ్ సమర్థించారు.

ముస్లింలకు అవసరమైన రక్షణను ముస్లింలీగ్ ఇవ్వజాలదు కాబట్టి దాని కాలం విస్తరణ వాంఛనీయమైన పరిణామం కాదన్నారు.

కావలిలో ఇరువురి అరెస్టు

కావలి, ఆగస్టు 8

కావలి నివాసులైన శ్రీ కొట్టెంపూడి కోటయ్య (వయస్సు 60) ను ఆయన కుమారుడు శ్రీ వెంకటేశ్వర్లు (25) సంబంధ నిటి ఉదయం ఇక్కడ కావలి పోలీసు ఇన్‌స్పెక్టర్ అరెస్టు చేశారు. అరెస్టు చేయడానికి గల కారణాలను వివరించకుండానే వారిని అరెస్టు చేశారు.

శ్రీ కొట్టెంపూడి కోటయ్య, ఆయన కుమారుడు వెంకటేశ్వర్లు గత రెండేళ్ళుగా తమ పిల్లలను చదివించుకుంటూ కావలిలో ఉంటున్నారు. వీరి స్వగ్రామం ఒంగోలు జిల్లా కందుకూరు తాలూకా పెరిదేసి.

వీరిని పోలీసులు ఎక్కడకు తీసుకెళ్ళింది తెలియ రావడం లేదు. వీరి బంధువులు సత్యులు వారి రక్షణ విషయమై ఆందోళన చెందుతున్నారు.

తమిళనాడులో అరెస్టులకు నిరసన

పుదుచ్చేరి, ఆగస్టు 8

తమిళనాడులో కమ్యూనిస్టుపార్టీ నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేసినందుకు పుదుచ్చేరిలో కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి తమిళనాడు ప్రభుత్వాన్ని నిరసించారు.

భూమిలేనిరైతులకు భూములపంచడానికి దేశవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో తమిళనాడు కమ్యూనిస్టుపార్టీ ప్రారంభించిన ఉద్యమం ఒక రాగమేనని ఆయన అన్నారు.

అరెస్టయిన వారందరిని విడుదల చేయాలని ఆయన తమిళనాడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రతీప శక్తుల కుట్రలే మత ఘర్షణలకు కారణం

పార్లమెంటేరియన్ల సదస్సులో ప్రధాని ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఆగస్టు 8

ప్రగతిని, మార్పును వ్యతిరేకించే పురాభావ చిహ్నాలైన ప్రతీప శక్తుల కుట్రలే మతోన్మాద ఘర్షణలకు కారణమని ప్రధాని శ్రీమతి గాంధి నేడిక్కడ మతోన్మాదానికి వ్యతిరేకంగా పార్లమెంటేరియన్ల సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తూ ఉద్ఘాటించారు.

ఇలాటి శక్తులు కూడా ప్రగతి గురించి చేశారు. మాట్లాడుతూంటాయని అయితే వారు చెప్పే శివచరణ్ ఝా కథర్లకి. చేసే తర్కంలోదారూరం ఉంటుందనీ ప్రధాని చెప్పారు. అయితే ఈ సందర్భంగా ఆమె ప్రత్యేకంగా ఏ ఒక్క పార్టీని గాని, సంస్థనుగాని పేర్కొనలేదు.

మత తత్వాలు ప్రజలను చీల్చి, ఒకరిపై ఒకరికి అపనమ్మకాలు రగిల్చాయి. సమైక్యత లేనిదే, మతం బలం పోకాలు లేకుండా ప్రజలంతా తమ ప్రాణ, మాన, ధనాలకు భద్రత ఉందనే హామీ లేనిదే దేశంలో ప్రగతి సాధ్యపడదు ఎవరికి అన్నారు.

మతోన్మాద దౌర్జన్యాలు అన్నమాట హిందువులకు ముస్లింలకు మధ్య ఏర్పడేది కాదనీ మేరకు ఒకవైపుతంలో ఉన్న విభిన్న గ్రూపుల మధ్య ఏర్పడేదేనా దీని క్రింద వస్తాయనీ ఆమె అన్నారు.

ఇలాటి దౌర్జన్యాలు భయంకరమైన అంటువ్యాధి లాటివి. అవి ప్రారంభమైతే విస్తరిస్తూనే ఉంటాయి. విభిన్న విద్యాసంస్థలలోని గ్రూపుల మధ్య ప్రారంభమైన ఈ పద్ధతులు ఆపూ నమ్మకాలుగల గ్రూపులన్నిటికీ ఈ కబంధ హస్తంలోకి లాగే ప్రమాదం ఉంటుంది అని ఆమె అన్నారు.

పౌరుల బాధ్యత

ఈ మతోన్మాద నిర్మూలనకు ప్రభుత్వం చేయగల్గింది చేస్తూనే ఉంటుందని అయితే అది చాలదని ప్రధాని అన్నారు.

దేశంలో ప్రతి పట్టణంలోను ప్రతి పల్లెలోను, ప్రతి విధిలోను ఉన్న పౌరులు మత సామరస్యాన్ని అవగాహన చేసుకొని తన పొరుగువారికి రక్షణ కల్పించడం తన బాధ్యతగా గుర్తించాలి. ఇలాటి ఘర్షణలలో తన పొరుగువారికి ఎలాటి ప్రమాదం జరగకుండా కాపాడటం తన కర్తవ్యం భావించాలి అని ఆమె అన్నారు. పౌరులందరికి ఈ విషయమై పట్టాసవారికుల్ని గావించేందుకు ఉద్యమాలంటివి ప్రారంభించాలని ఆమె ఉద్ఘాటించారు.

జాతీయ సమైక్యతా మండలి సిఫారసులను రాష్ట్ర ప్రభుత్వాలు అమలుజరపేందుకు అవసరమైన కృషియంతటిని ప్రభుత్వం గావిస్తున్నట్లు ప్రధాని చెప్పారు.

ఇలాటి పద్ధతులు ఎక్కడలో మత సామరస్యాన్ని కల్గించేందుకు దోహదం చేయగల సన్నని ఆశాకిరణాన్ని అని వ్యక్తపరిచారు. పార్లమెంటు సమ్మేళన ఇందుకు పూనుకున్నందుకు అభినందించారు.

మత సామరస్య సాధనశాతీకు సమస్యని ఇందుకు పార్టీభేదాలు విస్మరించి కృషిచేయాలని ప్రధాని విజ్ఞప్తిచేశారు.

మత తత్వాలను ఎదుర్కొనేందుకు సమర్థవంతమైన చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం వైపున కొన్ని బలహీనతలు ఉన్నమాట వాస్తవమేనని ఆమె అంగీకరించారు.

శ్రీ సర్దేశాయ్ ప్రసంగం

దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని నాశనంచేసి, అభివృద్ధి నిరోధక నిరంకుశ పాలనను తేవడమే మతోన్మాదవాదుల లక్ష్యం అని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఎస్. జి. సర్దేశాయ్ హెచ్చరించారు.

ఇప్పుడు దేశంలో మతోన్మాదం కొత్త వేషం వేసుకుని తిరిగి వక్రగ విస్తరిస్తోందని ఆయన అన్నారు.

ఈ కొత్త వేషంలో వస్తున్న మతోన్మాదం పూర్వకాలంలోకన్నా చాలా ప్రమాదకరమైందని ఆయన హెచ్చరించారు. ఇప్పటిది దౌర్జన్యయుత జాతీయ దురహంకార రూపాన్ని ధరిస్తున్నది. ప్రజలు ఏమిగా ఈ మతోన్మాద వాదుల కైవసంలోకి పోతున్నారు అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రధాని వ్యక్తపరిచిన భావాలతో శ్రీ సర్దేశాయ్, ఏకీభవం ప్రకటించారు.

మతోన్మాద శక్తులకు సమాధికట్టక పోతే దేశంలో సోషలిజంగాని పార్లమెంటరీ ప్రజా స్వామ్యంగాని వుండబోదని హెచ్చరించారు.

శ్రీ అమృత నహతా

మతోన్మాదం ఇప్పుడు కొత్త రూపంలో మరింత ప్రమాదకరంగా పరిణమిల్లిందని కాంగ్రెస్ సభ్యులు శ్రీ అమృత నహతా హెచ్చరించారు. మతోన్మాదాన్ని మంచుగా ఊహించవలసిన వీరైతనదేనని, ఈ ప్రమాదానికి వ్యతిరేకంగా పోరాడేందుకు బహుళ కార్యక్రమాన్ని రూపొందించారని అయనఅన్నారు.

ఒకవిధ్వంసాత్మకమైనవ్యవస్థ చేపట్టబడినతరుణంలోను, ఒక ప్రధాన విదేశ ప్రముఖుడు పర్యటనకు వచ్చిన సమయంలోను ప్రజల దృష్టిని ప్రత్యక్షదాడుల నట్టించేందుకు వీటిని కొన్ని దుష్టశక్తులు బయల్దేరదీస్తున్నాయని ఆయన అన్నారు.

అలాటి సమయాలలో ప్రభుత్వ మూ ప్రజలూ సమిష్టిగా వాటిని ఎదుర్కొనేందుకు ముందు జాగ్రత్తతో చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు.

చంద్రజిత్ యాదవ్

స్వేచ్ఛ స్వాతంత్ర్యం పేరిట ఆర్. ఎస్. ఎస్. వంటి మతోన్మాద సంస్థలు చలరేగుటానికి అనుమతించరాదని కాంగ్రెస్ సభ్యులు శ్రీ చంద్రజిత్ యాదవ్ ఉద్ఘాటించారు. ఈ దౌర్జన్యాలను అరికట్టే త్రుంచడానికి సమర్థవంతమైన చర్యలు చేపట్టడంలో విఫలమైన అధికారులపై తీవ్రమైన చర్యలను ప్రభుత్వం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

5 ప్రతిపక్షాల నాయకుల సమావేశం

లక్నో, ఆగస్టు 8

రాష్ట్రంలో పి.డి. ఆర్డినెన్స్, విశ్వవిద్యాలయాల సవరణ ఆర్డినెన్సుల జారీ అనంతరం అధికారంలో ఉన్న మిశ్రమ ప్రభుత్వం జనసంఘ నిర్మాణాన్ని కొల్పోయిందని యు.పి. జనసంఘలోని అయిదు ప్రతిపక్ష పార్టీల నాయకుల సంయుక్త సమావేశంలో తీర్మానించారు.

సిండికేట్, జనసంఘ, ఎస్. ఎస్. పి, పి. ఎస్. పి, ఇండిపెండెంట్ గ్రూపుల నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

అధికారంలో ఉన్న పక్షం సభ్యులను కూడా ప్రభుత్వ ఆర్డినెన్సులపై అభిప్రాయ భేదం ఉందనిగా పేర్కొన్నారు. ఈ విషయమై గవర్నర్‌ను కలుసుకోవాలికూడా వారు నిర్ణయించారు.

జనసంఘ సమావేశం లేనపుడు విధించబడిన ఆర్డినెన్సులను జనసంఘ పరిరక్షించేందుకు వీలుగా విధానసభ (అసెంబ్లీ) సమావేశాన్ని ఏర్పాటుచేయవల్సిందిగా గవర్నర్‌కు విజ్ఞప్తి చేయాలనికూడా వారు నిర్ణయించారు.

మార్క్సిస్టులపై నక్సలైట్ల దాడి

కలకత్తా, ఆగస్టు 7

హౌరాజిల్లా దారివద్ద మార్క్సిస్టు అనుయాయులు, నక్సలైట్లకు జరిగిన ఘర్షణలో ఇద్దరు మార్క్సిస్టులను నక్సలైట్లు పొడిచి చేశారు.

ఈ ఘర్షణలో ఇంకా అనేకమంది గాయపడ్డారు. ఈ సందర్భంలో పోలీసులు నలుగురిని అరెస్టు చేశారు. ఒక బాంబు, ఇతర మారణాయుధాలు పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు.

గాయపడినవారిపరిస్థితి ప్రమాదంగావుంది.

ఈ రెండు గ్రూపుల మధ్య దాదాపు ఒక గంట ఘర్షణ జరిగింది. వీరు బాంబులు, ఇటుకలు, ఇతర మారణాయుధాలు ప్రయోగించినట్లు పోలీసులు చెప్పారు.

కేసుకొట్టివేత

విగాఖపట్నం, ఆగస్టు 8

దింతపల్లి తాలూకా, నిప్పులదొడ్డి, కొక్కిరపల్లి గడ్డలో సమావేశమై, ఆ ప్రాంతంలోని ధనికులను, వడ్డీ వ్యాపారులను తంపి వేసేందుకు కుట్ర చేశారని పోలీసులు, కొందరిపై జనాయించిన కేసును, విశాఖపట్నంజిల్లా అడిషనల్ సెషన్స్‌జడ్జి శ్రీ రామమూర్తిరాజు కొట్టివేశారు.

డాక్టర్ ఎం. ఎల్. నారాయణ, శేఖర్, పురిందంటి, రంగారావు, అప్పారావురెడ్డి, జన్నాది సుబ్బారావు, పృథ్వీసింగ్, బి.వి. పూర్ణయ్య, వెంకటనాయుడు తదితరులపై ఇరికించబడ్డారు.

ముద్దాయిల తరపున శ్రీ వెంకట్రామ నాయుడు, శ్రీ వలవలిరావు, శ్రీ వేన్నూరి యణ వాదించారు. ప్రాసిక్యూషన్ తరపున శ్రీ రమణ పాత్రుడు వాదించారు.

కేరళ ముస్లిమ్ లీగ్ ఆమోదం

ఐక్యసంఘటన కనీస కార్యక్రమానికి

కోజికోడ్, ఆగస్టు 9

ఐక్యసంఘటన కనీస కార్యక్రమాన్ని కేరళ ముస్లిమ్‌లీగ్ రాష్ట్ర పార్లమెంటరీబోర్డు నిన్న చర్చించి ఆమోదించింది.

మధ్యంతర ఎన్నికలలో ముస్లింలీగ్ పోటీచేసే నియోజకవర్గాలు వాటిలో పోటీచేసే అభ్యర్థులపై ప్రాథమిక తర్జుమా జరిపింది

ఆగస్టు 16 న కన్నూర్‌లో జరిగే పార్లమెంటరీబోర్డు సమావేశంలో అభ్యర్థులను సంబంధించి తుది నిర్ణయం చేస్తుంది.

ఐక్యసంఘటన కొచ్చిన్‌లో ఆగస్టు 11 న సమావేశం జరుపుకుంటుంది. నీట్ల సంపిజీపై తుది నిర్ణయం చేస్తున్నది.

ఆగస్టు 18 న కేరళ ముస్లిమ్‌లీగ్ రాష్ట్ర సమితి ఎన్నికల సంయుక్త సమావేశం జరుపుకుంటుంది ప్రకటించారు.

వచ్చే వారం నుండి ముస్లిమ్‌లీగ్ ఎన్నికల రంగం లోనికి ప్రవేశిస్తుంది.

కమ్యూనిస్టు పార్టీ, కేరళ కాంగ్రెస్ చర్చలు ముగింపు

తిరువనంతపురం, ఆగస్టు 8

రాష్ట్రంలో రానున్న మధ్యంతర ఎన్నికల్లో సీట్లు సర్దుబాటు విషయమై కమ్యూనిస్టు పార్టీ, కేరళ కాంగ్రెస్ మధ్య జరిగిన ప్రాథమిక చర్చలు నేడు ముగిశాయి.

చర్చల్లో పురోగతిస్థితి లేకపోగా కేరళ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. ఎం. జార్జ్ చెప్పారు. తమపార్టీ కార్యవర్గం రేపు సమావేశమౌతున్నదని, చర్చల వివరాలు కార్యవర్గానికి తెలియజేస్తామన్నారు. తుది నిర్ణయం చేయవలసింది కార్యవర్గమే నన్నారు.

సీట్ల సంపిజీ విషయమై తుది ఒప్పందానికి రావడానికి ఐక్యసంఘటన పార్టీలు ఆగస్టు 11 న ఎర్నాకులంలో సమావేశమౌతున్నవి.

కొట్టాయంలో వివాదాస్పద కార్యక్రమంతో సహా కొన్ని స్థానాల విషయంలో తమ పార్టీ, కమ్యూనిస్టుపార్టీ గట్టిగా పట్టుపడుతున్నాయని శ్రీ జార్జ్ చెప్పారు.

కేరళ కాంగ్రెస్‌లో ప్రాథమిక చర్చలు ముగిశాయని, రెండు పార్టీలమధ్య తదుపరి చర్చలు కొనసాగుతాయని రాష్ట్ర కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ కె.ఎన్. ఆనందన్ చెప్పారు.

ఆగస్టు 9 న త్రివేండ్రంలో జరగబోయిన కమ్యూనిస్టు సమితి సమావేశం వాయిదా వేయబడినట్లు ఆయన చెప్పారు.

ఆగస్టు 15 ఉత్సవాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 9

స్వాతంత్ర్య దిన ఉత్సవాలలో పాల్గొనేందుకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది.

ఆగస్టు 15 న సైనిక బలగాలు, పోలీసులు సమర్పించే గౌరవ వందనాన్ని ఎర్రకోట వద్ద ప్రధాని స్వీకరిస్తారు.

ఎర్రకోటపై ప్రధాని జాతీయపతాకాన్ని ఎగుర వేస్తారు.

రాష్ట్రపతి భవన్ లోనూ ఉత్సవాలు జరుగుతాయి.

రాష్ట్రప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, కాలేజీలలోను స్కూళ్ళలోను తగిన ఉత్సవాలు జరుపవలసిందిగా కేంద్రంకోరింది.

కాంబోడియా విముక్తి సేనల అప్రతిహత దాడులు

నాంఫెన్, ఆగస్టు 9

నాంఫెన్ పట్టణానికి 30 కిలోమీటర్ల దూరంలో సాంగ్ పట్టణంపై విముక్తిసేనలు మళ్ళీ దాడులు ప్రారంభించాయి.

నాంఫెన్‌కు ఈశాన్య ప్రాంతంలో 75 కిలో మీటర్ల దూరంలో ఉన్న స్కౌన్ పట్టణంపై కూడా విముక్తిసేనలు తీవ్రంగా దాడిచేశాయి.

కాంపాంగ్‌చామ్ ప్రాంతం రాజధానియైన ప్రేబోటింగ్ పట్టణంవద్ద కూడా కాంబోడియా విముక్తి సేనలు తీవ్రంగా దాడులు నాగిస్తున్నాయి. విముక్తి సేనలు వియామ్ కీర్ వద్దనున్న విమానాశ్రయంపై దాడి చేయాలని కాంబోడియా ప్రభుత్వం విన్న వ్రటించింది.

నాంఫెన్‌కు దక్షిణ దిశలోవున్న సాంగ్ పట్టణంపై ఈవారంలోనే మూడు సార్లు దాడిచేశారు.

కాంపాంగ్‌చామ్ విమానాశ్రయాన్నికూడా కాంబోడియా విముక్తి సైనికులు ధ్వంసం చేశారు.

తప్పిపోయిన జాలర్లకై అన్వేషణ

లండన్, ఆగస్టు 9

శుక్రవారంనాడు జాడ తెలియకుండా పోయిన 100 మంది జాలరుల ఆచూకీకై బోట్లద్వారా, విమానాలద్వారా గాలిస్తున్నారు.

శుక్రవారంనాడు వచ్చిన తుఫానులో 25 బోట్లలో వున్న 100 మంది జాలర్లు సింహళం వద్దగల తీరంలో జాడ తెలియకుండా పోయారు విషయం

భూ ఆక్రమణ పోరాట సంరంభం

ద్విగుణీకృత ఉత్సాహంతో సన్నాహాలు

150 గ్రామాల్లో భూ ఆక్రమణ ప్రచారం

ఒంగోలు జిల్లా యువజన సదస్సు

(విశాలాంధ్ర విలేకరి)

ఒంగోలు, ఆగస్టు 9

భూ ఆక్రమణ పోరాట ఉద్యమాన్నిగురించి సైకిళ్ళపై మొత్తం 150 గ్రామాలలో ప్రచారం చేయాలని ఒంగోలుజిల్లా యువజన సదస్సు కార్యక్రమం తీసుకొన్నది.

ఒంగోలుజిల్లా యువజనసదస్సు ఆగస్టు 4వ తేదీ ఒంగోలులో అయ్యన్న పెట్టివద్దంలో జరిగింది. జిల్లాలో వి అన్ని తాలూకాలనుండి 200 మందికి పైగా ప్రతినిధులు హాజరైనారు. సమావేశ ప్రారంభంలో శ్రీ వెంకటేశ్వర్లు యువజన సంఘపతాకాన్ని ప్రతిష్ఠించారు. శ్రీ యు టి రంగశంకరయ్య, డి వినిశెట్టిసుబ్బారావు, వి. రంగనాయకులు అధ్యక్షవర్గంగా ఎన్నికైనారు. శ్రీ టి. రామనాథం, కె. గౌరీనాథం, సూకటోటి కోటయ్య, గజ్జల కోటిరెడ్డి, డి. శేషారామయ్య సౌజన్య సంఘంగా ఎన్నికైనారు.

శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు స్వాగతం చెప్పారు.

రాష్ట్ర యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ ప్రకాశరెడ్డి రాజకీయ రిపోర్టు ఇచ్చారు. అన్ని తాలూకాలనుండి స్థానిక రిపోర్టులు, చర్చలు అయిన తరువాత త్వరలో జిల్లా మొత్తంలో 10 వేల యువజన సంఘ పతాకాన్ని ఎత్తివేసి మహానేత ఆదేశాలకు విధేయులయినారు.

భూ ఆక్రమణ పోరాట కార్యక్రమం ప్రచారంలో బాగుగా ఒంగోలు, కందుకూరు సైకిళ్ళపై 109 గ్రామాలలో 4 దినాలు, గిద్దలూరు దళం 10 గ్రామాలలో, వేటపాలెం దళం 20 గ్రామాలలో, కనిగిరి దళం 30 గ్రామాలలో ప్రచారం సాగించాలని నిర్ణయించారు.

సమీప కేంద్రాలలో యువజనసంఘం అధ్యక్షులతో భూ ఆక్రమణ సాగించాలని నిర్ణయించారు.

త్వరలోనే జిల్లా కార్యవర్గం సమావేశం నిర్వహించడానికి నిర్ణయించారు. ఉప్పలో రైతుసంఘం అధ్యక్షులు శ్రీ దాసిరెడ్డి మల్లిఖార్జునరావు తాలూకా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ కొన్నుల శేషారెడ్డి తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి శ్రీ అమరం కృష్ణయ్య పాల్గొని భూ ఆక్రమణ పోరాటం ప్రాముఖ్యతను గురించి ఆగస్టు 10 వ తేదీన మంగళగిరిలో జరిగే ప్రదర్శనను గురించి మాట్లాడారు.

ఒంగోలు పాలెం లో కమ్యూనిస్టుపార్టీ జనరల్‌బాడీ సమావేశం జరిగింది. తాలూకా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ కొన్నుల శేషారెడ్డి భూ ఆక్రమణ - ఇండ్ల స్థలాల ఆక్రమణ పోరాటం ప్రాముఖ్యతను గురించి వివరించారు.

సిరిసిల్ల తాలూకాలో భూ ఆక్రమణ

సి. హెచ్. రాజేశ్వరరావు నాయకత్వాన

సిరిసిల్ల, ఆగస్టు 9

ఆగస్టు 15 న సిరిసిల్లలో ప్రకటా ప్రదర్శన నిర్వహించాలని, తాలూకాలో రెండు గ్రామాలలో భూ ఆక్రమణ పోరాటం నిర్వహించాలని సిరిసిల్ల తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం నిర్ణయించింది.

ఆగస్టు 3 వ తేదీ జరిగిన ఈ సమావేశానికి శ్రీ శంకరరెడ్డి అధ్యక్షత వహించారు. భూ ఆక్రమణ పోరాటం గురించి శ్రీ జె. ఆనందరావు రిపోర్టు ఇచ్చారు.

లింగమనేని గ్రామంలో వంద ఎకరాలు ప్రభుత్వ భూములున్నవి. దాన్ని పేదలు సాగు చేసుకొనేటందుకు కాంగ్రెసు నాయకులు అడ్డుపడుతున్నారు. పట్టాలకోసం పేదలు పెట్టుకున్న దరఖాస్తులు తహసీల్‌దార్ కార్యాలయంలో పడివున్నాయి. కాబట్టి ఆ గ్రామ పేదలే ఆ భూములు ఆక్రమించాలని నిర్ణయించారు. కానీనగర కమ్యూనిస్టు నేత నాయకులు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు ఈ ఆక్రమణ పోరాటానికి నాయకత్వం వహిస్తారు.

అలాగే నిమ్మపల్లి, గర్జనపల్లి, మరిమడ్ల పట్టాలమల్ల, తిమ్మాపురం మొదలగు గ్రామాలలో సాగుకు లాయకైన అటవీ భూములు వేలాదిఎకరాలున్నవి. గ్రామానికిదగ్గరలోవున్న సారవంతమైన ఇట్టి భూములను ఆక్రమించేందుకు కూడా నిర్ణయం తీసుకున్నారు.

ఈ ప్రాంత భూ ఆక్రమణ పోరాటానికి శ్రీ జె. ఆనందరావు నాయకత్వం వహిస్తారు.

పట్టాల సాధనకు ఆందోళన

బందరులో కార్యాచరణ కమిటీ ఏర్పాటు

బందరు, ఆగస్టు 9

బందరులో ఇండ్ల స్థలాల, బంజరు భూముల పట్టాల సాధనకై ఆందోళన జరిపేందుకుగాను ఇటీవల జరిగిన ఒక సదస్సులో కార్యాచరణ కమిటీ ఏర్పాటు చేయబడింది. వివిధ పార్టీలు, ప్రజా, కార్మికసంస్థలు ఈ ఆందోళనకు తోడ్పాటు నివ్వవలసిందిగా విజ్ఞప్తిచేస్తూ సదస్సు తీర్మానించింది.

సదస్సుకు శ్రీ రావూరి రాములు అధ్యక్షత వహించారు.

వివిధ ప్రాంతాల నుండి 70 మంది సదస్సుకు హాజరయ్యారు.

దేశ వ్యాపితంగా కమ్యూనిస్టుపార్టీ నిర్వహిస్తున్న భూ పోరాట ప్రాముఖ్యతను కమిటీలో వివరించి కమిటీకి అధికారం యివ్వజరిగింది

చిత్తూరుజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యక్రమం

తిరుపతి, ఆగస్టు 9

చిత్తూరుజిల్లా కమ్యూనిస్టుసమితి సమావేశం ఈనెల 2 వ తేదీ తిరుపతిలోజరిగింది. శ్రీ డి జగన్నాథం అధ్యక్షత వహించారు.

జిల్లాసమితి కార్యదర్శి శ్రీ కృష్ణారెడ్డి ప్రసంగిస్తూ జిల్లాలో ప్రభుత్వ ఇంజరు భూములను భూమిలేని రైతు వ్యవసాయ కార్మికులకు పంచాల్సిన అవసరంగురించి వివరించారు.

కుప్రదిగిరితాలూకాలో కమ్యూనిస్టుపార్టీ క్రిందపనిచేసే దాదాపు 3500 ఎకరాల సారవంతమైన బంజరు భూమిని, ఇదేతాలూకాలో సేద్యయోగ్యమైన మిడుపయోగంగా పడివున్న మరిం భూములను, సత్యవేడు తాలూకా వరదయ్యపాళెం ప్రక్కన వున్న కొండాపండని బంజరుభూములను, పుంగనూరు తాలూకా తదుంబడా భూస్వామి, ప్రస్తుతం కాంగ్రెసు కార్యదర్శి శ్రీ రామస్వామిరెడ్డి వారిచేత పేరున ఆక్రమిస్తున్న 900 ఎకరాల సారవంతమైన బంజరు కమ్యూనిస్టుపార్టి కార్యకర్తలు నాయకత్వం వహించి, స్థానికులచేత ఆక్రమించుటకు చేయాలని కౌన్సిల్ తీర్మానించింది.

తిరుపతి చుట్టుప్రక్కల వాలామంది విద్యార్థులు యస్. వి. యూనివర్శిటీ విచిత కళాశాలల్లో ప్రవేశలేఖలు చేస్తున్నందున దాన్ముగైన అధికార్ల ఎక్షాన్ ధర్మాలను కౌన్సిల్ విరమిస్తూ ఈ విషయంలో న్యాయం చేకూర్చవలసిందిగా ప్రభుత్వ కోర్కెను అర్థిస్తూ కౌన్సిల్ మరొక తీర్మానం కోరింది.

గుంటూరు తాలూకాలో

మంగళగిరి, ఆగస్టు 9

గుంటూరు తాలూకా కమ్యూనిస్టు సమితి సభ్యులు, కార్యకర్తలు విస్తృత సమావేశం మంగళగిరిలో నిన్న గోపా నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్య భూ పోరాట కార్యక్రమం గురించి వివరించిన తరువాత తాలూకాలో ఆక్రమించబడానికి తగిన బంజరును గురించి-ఇండ్ల స్థలాలను గురించి చర్చించి, నాలుగు కేంద్రాలలో భూ ఆక్రమణ సాగించాలని నిర్ణయించారు. తుళ్ళూరు తాలూకా రైతుసంఘం అధ్యక్షులు శ్రీ దాసిరెడ్డి మల్లికార్జునరావు తాలూకా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ కొన్నుల శేషారెడ్డి తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి శ్రీ అమరం కామేశ్వరయ్య తదితరులు వారు పాల్గొన్నారు. భూ ఆక్రమణ పోరాటానికి నాందిగా ఆగస్టు 10 వ తేదీన మంగళగిరిలో ప్రదర్శన జరపాలని రాత్రికి జరిగిన సమావేశం నిర్ణయించింది.

మంగళగిరి

మంగళగిరి, ఆగస్టు 8

మంగళగిరి ఏరియాలో భూ ఆక్రమణ పోరాటానికి ప్రజలను తదితరులను ఆయా గ్రామాల భూ సమస్యను ఇండ్ల సమస్యను గురించి వివరాలు చేరిందటానికి చినకాకాని, వడ్డేశ్వరం, పెనుమడ్లపూడి, కొలనుకొండ, తక్కెళ్ళపాడు గ్రామాల్లో ఆగస్టు 2 వ తేదీనుంచి 5 వ తేదీవరకు సమావేశాలు జరిపి సమస్యను వివరించడం జరిగింది. చినకాకాని లో జరిగిన సమావేశానికి శ్రీ యార్లగడ్డ సుబ్బారావు అధ్యక్షత వహించారు. 60 మంది వ్యవసాయ కార్మికులు హాజరైనారు.

వడ్డేశ్వరంలో జరిగిన సమావేశానికి సభ్యులు, సానుభూతిపరులు, వ్యవసాయ కార్మికులు 80 మంది హాజరైనారు.

పెనుమడ్లపూడిలో జరిగిన సమావేశానికి శ్రీ వడ్లపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. 60 మంది హాజరైనారు.

కొలనుకొండ సమావేశానికి 20 మంది వ్యవసాయ కార్మికులు హాజరైనారు. ఇంజరు సమస్య. ఇండ్లస్థలాల సమస్యలు గురించి అనేకమంది వచ్చిన్లో పాల్గొని ఇండ్లస్థలాల ఆక్రమణకు తమ సంపూర్ణతను తెలియచేశారు.

పై సమావేశాల్లో తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్య తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ దాసిరెడ్డి మల్లికార్జునరావు, తాలూకా వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ అమరం కృష్ణయ్య పాల్గొని ఆక్రమణ పోరాటం ప్రాముఖ్యతను గురించి ఆగస్టు 10 వ తేదీన మంగళగిరిలో జరిగే ప్రదర్శనను గురించి మాట్లాడారు.

తక్కెళ్ళపాడులో కమ్యూనిస్టుపార్టి జనరల్‌బాడీ సమావేశం జరిగింది. తాలూకా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ కొన్నుల శేషారెడ్డి భూ ఆక్రమణ - ఇండ్ల స్థలాల ఆక్రమణ పోరాటం ప్రాముఖ్యతను గురించి వివరించారు.

ఎక్కడికక్కడ ఎన్నుకోబడిన కార్యాచరణ కమిటీలో శ్రీ కుందేటి సుబ్బారావు కన్వీనరుగా, శ్రీయుతులు కరణం వెంకటేశ్వర్లు, బూర్ల రాము, తురకా పిచ్చయ్య, జమ్ము లక్ష్మయ్య, దుంపుకుంట రామస్వామి, గోవాడి నిరీక్షణరావు, రావూరి రాముడు, సంజీవరావు, పామర్తి సుబ్బారావు సభ్యులుగా వున్నారు.

ఈకమిటీ వివరవేదులకిరిగి కార్యక్రమం చురుకుగా సాగించుటకు సహాయపడాలని, 10వ తేదీన కలెక్టరు వద్దకు ప్రదర్శన జరపాలని నిర్ణయించారు.

పాకలు వేసుకుని నివసిస్తున్న వారికి పట్టాలు యివ్వాలని నివేశస్థలాలు యివ్వాలని ప్రభుత్వాన్ని తీర్మానం చేస్తూ తీర్మానించారు.

భూపోరాటంలో విద్యార్థి యువజనులంతా పాల్గొనాలి

కేడిల్లి, ఆగస్టు 8

పెనుకొండ జిల్లా, సత్యవేడు తాలూకాలో ఆగస్టు 15 నుండి జరిగే భూ ఆక్రమణ పోరాటంలోవిద్యార్థి యువజనులంతా పాల్గొనాలని విద్యార్థి యువజన సమితి కన్వీనర్ శ్రీ వి. ప్రభాకరరెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

ప్రభుత్వ నిర్బంధ చర్యలన్నిటికీ తలొగ్గకుండా పేద ప్రజలు చూపుతున్న భూ పోరాటం శీఘ్రంగా సాగినప్పుడే వరితనాలు దగ్గరుగుతారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆగస్టు 20 వ తేదీ బంజర్ల ఆక్రమణ

బావట్ల తాలూకాలో

బాపట్ల, ఆగస్టు 9

ఆగస్టు 20వ తారీఖు బంజర్ల ఆక్రమణ, పట్టణాల్లో ఇళ్ళస్థలాల ఆక్రమణ ప్రారంభించాలని బాపట్లతాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం నిర్ణయించింది.

ఇటీవల జరిగిన ఈ సమావేశానికి శ్రీ కృష్ణానందం హాజరై జిల్లా సమితి నిర్ణయాలను వివరించారు.

తాలూకా సమితి కార్యదర్శి శ్రీ మెట్ల వీరయ్య గత సంవత్సరం తాలూకాలో జరిగిన బంజరు పోరాటం గురించి వివరించారు.

ఆగస్టు 10 వ తేదీ బంజరు పోరాట యాత్ర నిర్వహించాలని కూడా నిర్ణయించారు.

భూ పోరాట ప్రచారం

రామన్నపేట తాలూకాలో

మోత్కూరు, ఆగస్టు 8

నల్లగొండజిల్లా రామన్నపేట తాలూకా మోత్కూరు యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ రాంచంద్రం, శ్రీ రాములు నాయకత్వాన దళ్ళుగాయిద్యాలతో "భూములిస్తే వస్తాయిస్తాం; బంజరు భూములు ఆక్రమిస్తాం; మొలకల నినాదాలతో పాదయాత్రగా, కపురాజుపల్లి, రాపాకా, పోతరెడ్డిపల్లి గ్రామాలలో ప్రచారం ఆగస్టు 1 న చేయడం జరిగింది.

ఈ ప్రదర్శన రాత్రి రహీంఖాన్ పేట చేరుకున్నది. ఆ గ్రామంలో 300 మందితో పూరేగింపు సాగింది.

తర్వాత జరిగిన సభలో శ్రీ సోముడు ప్రసంగించారు.

పెద్దాపురం తాలూకాలో

పెద్దాపురం, ఆగస్టు 8

ఆగస్టు 10 వ తేదీ పెద్దాపురం డిప్యూటీ కలెక్టర్ వద్దకు ప్రజా ప్రదర్శనను నిర్వహించాలని, భూ ఆక్రమణ పోరాటాన్ని ఉధృతం గావించాలని పెద్దాపురం, సామర్లకోట పట్టణ కమ్యూనిస్టు సమితి సభ్యుల సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశం ఈ నెల 3 వ తేదీ శ్రీ బళ్ళ అప్పారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో శ్రీ బూరవి వెంకటసుబ్బయ్య హాజరై రాజకీయ నివేదిక ఇచ్చారు.

పెద్దాపురం తాలూకా అనూరు - సూరంపాలెం గ్రామాల తాలూకు అడవి బంజరు సాగుకు లాయకైనది వేలాది ఎకరాలు వున్నది. ఈ భూమి అనూరు, సూరంపాలెం, వాలు తిమ్మాపురం, కొంతమర్లి గ్రామాలకు అనుకొనివుంది.

సెంటు భూమి కూడాలేని హరిజనులు తదితర వ్యవసాయ కార్మికులు సమాజ లేక ఇతివరకలోనే అటవీశాఖాధికారులకు ఆయుధ సంకటం చేయించే ఎన్నాళ్లు చేయించవలసి వచ్చిందో అనేకసార్లు అర్జీలు పెట్టుకోవడం జరిగింది. కాని ఏ విధమైన చర్య తీసుకొనివుండలేదు.

కాని ఈ అటవీ భూమిని హరిజనులకు, వ్యవసాయ కార్మికులకు, పేదసాదలకు పట్టాలను యివ్వాలని ప్రభుత్వాన్ని కోరింది.

ఉప్పలపాడులో 600 మంది ప్రదర్శన

ఉప్పలపాడు, ఆగస్టు 9

దామర్ల తాలూకా ఉప్పలపాడు గ్రామంలో భూ ఆక్రమణ పోరాటం సంబంధంగా ఆదివారం ప్రదర్శన జరిగింది.

ఉప్పలపాడు ఏరియా కమ్యూనిస్టుపార్టి కార్యకర్తల సమావేశం యిటీవల క్రీకరణం రంగారావు అధ్యక్షతన జరిగింది. దానాపు 300 మంది హాజరయ్యారు.

సమావేశానంతరం ఆదివారంనుండికి ఉరేంపు జరింపి, ఉరేగింపు తమనాథ శ్రీ చారిపేట సుబ్బారావు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. జిల్లా కమ్యూనిస్టుపార్టి కార్యదర్శి శ్రీ మంచాల నాగిరెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

బొంబాయిలో గవర్నరు భూముల ఆక్రమణ

51 మంది పి. యస్. పి., యస్. యస్. పి. కార్యకర్తల అరెస్టు

బొంబాయి, ఆగస్టు 9

బొంబాయి గవర్నర్‌కు రాష్ట్రభవన్ చుట్టూ ఉన్న అదనపుభూములను నేడు ఎస్.పి.పి. యస్. యస్. పి. కార్యకర్తలు ఆక్రమించుకోవడానికి 51 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

ఇక్కడ దక్షిణబొంబాయిలో వారిత్యాక్త గవర్నరు మైదానంనుండి 3 వేల మంది వాలంటీర్లతో ప్రదర్శనజరిగింది. దీనికి పార్లమెంటు సభ్యుడు శ్రీ నాథ్‌పాయ్, శాసన సభ్యుడు డాక్టర్ దత్తా సమంత్ లు నాయకత్వం వహించారు.

ఈ గవర్నరు మైదానంమీదే అర్థరాత్రి 23 సంవత్సరాల క్రితం గాంధీజీ 'క్విట్ ఇండియా' పిలుపు ఇచ్చారు.

పోలీసులు వారిని వద్ద పోలీసు వలయాన్ని ప్రదర్శించి చేరుకగా ఈ అరెస్టులు జరిగాయి. అందులోనుండి గవర్నరుగారి వద్ద ప్రదర్శనకు నుద్దేశించి శ్రీ నాథ్‌పాయ్ ప్రసంగించారు.

28 సంవత్సరాల క్రితం స్వాతంత్ర్య పోరాటం జరిపిన పోలీసు కక్షులు, తిరిగి మరొక నూతన విప్లవం తీసుకురావడానికి ఇప్పుడు సమీకృత మయ్యాయని ఆయన అన్నారు.

అనేక కష్టాలు పడి తెచ్చుకున్న స్వాతంత్ర్యాన్ని ఇంకేంటి అంటంటే లక్ష్యంగా ఈ 'నూతన విప్లవం' ఈ కార్మికోద్యమ ప్రాంతంనుండే ప్రారంభించాలన్నారు.

మాస్కోకు త్వరలో బ్రాంట్ పయనం

సోవియట్ - పశ్చిమ జర్మనీల ఒప్పందంపై సంతకం చేసేందుకు

బాన్, ఆగస్టు 9

సోవియట్ యూనియన్ మధ్య జరిగిన ఒప్పందంపై సంతకం చేయుటకు పశ్చిమ జర్మన్ ఛాన్సలర్ విల్లీ బ్రాంట్ త్వరలో మాస్కోకు వెళ్ళనున్నారు.

ఇరు దేశాలమధ్య జరిగిన ఒప్పందాన్ని పశ్చిమ జర్మనీ మంత్రివర్గం ఆమోదించింది. ఒప్పందంపై సంతకం చేయుటకు బ్రాంట్ మాస్కో వెళ్ళారని మంత్రివర్గం నిర్ణయించింది. ప్రభుత్వ ప్రతినిధి ఒకరు గత రాత్రి యీ విషయాన్ని ప్రకటించారు.

మంత్రివర్గ సమావేశంలో విదేశాంగ మంత్రి వాల్టర్ షీల్ ఒప్పందంపై పూర్తి వివరణ యిచ్చారు.

ఒప్పందాన్ని గూర్చి తిరిగి చర్చించుటకు మంత్రివర్గం తిరిగి మంగళవారం సమావేశం కానున్నది.

చాన్సలర్ బ్రాంట్ మంత్రివర్గ సమావేశంలో పాల్గొనుటకు నార్వేనుండి వచ్చారు. బ్రాంట్ ప్రస్తుతం నార్వేలో విశ్రాంతి తీసుకుంటున్నారు.

సోవియట్ - పశ్చిమ జర్మనీల మధ్య జరిగిన ఒప్పందాన్ని చర్చించుటకు మంత్రివర్గం పూర్తిగా హాజరయింది

లావోస్ ప్రధానికి పాథెట్‌లావో నాయకుని సందేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 9

లావోస్ ప్రధాని ప్రిన్స్ సౌవన్నఫూమాకు పాథెట్ లావో నాయకుడు ప్రిన్స్ సోపాన్ వాంగ్ ఒక సందేశం పంపారు.

ఇరువురి ప్రతినిధుల త్వరలో సమావేశం కావాలని పాథెట్ లావో నాయకుడు కోరారు.

వి. వి. సి. వార్తా సంస్థ యీ విషయాన్ని తెలియజేస్తున్నది.

లావోస్‌లో శాంతి సాధించుటకు అన్ని పక్షాల ప్రతినిధులను సమావేశ పరచాలని, ఇందుకు ప్రిన్స్ ప్రతినిధుల సమావేశమవ్వాలని ఆనందేశంలో పేర్కొనబడింది.

యస్. యస్. పి. కార్యకర్తలచే 300 ఎకరాల ఆక్రమణ

లక్నో ఆగస్టు 8

సంయుక్త సోషలిస్టు పార్టి కార్యకర్తలు లక్నో జిల్లాలోని భూస్వామికి చెందిన 300 ఎకరాల భూమిని యీరోజు ఆక్రమించుకున్నారు.

భూ ఆక్రమణ ఉద్యమం యీరోజు నుండి యస్. యస్. పి. ప్రారంభించింది.

లక్నోకు 328కి.మీ.ల దూరంలోవున్న మైకోరా గ్రామంలో ఈభూమిని ఆక్రమించుకున్నారు.

త్రివేణి మున్నిదేవి నాయకత్వాన ఈ ఆక్రమణను జరిగాయి.

మాజీ కేంద్రమంత్రి సనవాఖాన్‌కు చెందిన 600 ఎకరాల భూమిని ఆక్రమించుకునేందుకు యస్. యస్. పి. పార్లమెంటు సభ్యుడు శ్రీ నాగేశ్వర్‌పాశా నాయకత్వాన యస్. యస్. పి. కార్యకర్తలు కొంతమంది సోహానపూర్ చేరుకున్నారు.

రాష్ట్రంలో ప్రముఖ వందదారమిద్దాం యజమానులు శ్రీ హర్జీత్‌సింగ్ మజీదియా శ్రీ సురేంద్రసింగ్ మాజీదియాలు చెందిన నాలుగు పెద్ద క్షేత్రాలను ఆక్రమించుకునేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

ఆగస్టు 25 న మక్దూం ప్రథమ వర్ధంతి ఉత్సవాలు

హైదరాబాద్, ఆగస్టు 7

మహాకవి మక్దూం మొహియుద్దీన్ ప్రథమ వర్ధంతి ఉత్సవం ఆగస్టు 25 వ తేదీన హైదరాబాద్, విజయవాడ, గుంటూరు పట్టణాలలో జరుగుతుంది.

ఈ వర్ధంతి పురస్కరించి పాల్గొనదానికి ప్రముఖ కథానిలా రచయితలు శ్రీ కృష్ణ దేవ్, శ్రీ సల్మాసిద్దిక్కీలు ఆగస్టు 24 న హైదరాబాద్ చేరుకుంటారు.

కేంద్ర పబ్లిషింగ్ హౌస్ (ఢిల్లీ) ప్రచురించిన 'మక్దూం' అనే ఒక చిన్న గ్రంథాన్ని కూడా ఆ సందర్భంగా విడుదల చేస్తారు. ఆ గ్రంథాన్ని డాక్టర్ రాజహమీద్‌గౌస్ రచించారు.

మక్దూం ఉర్దూ అభిమానులకు తెలుగు అనువాదాలను విజయవాడ విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌసువారు ప్రచురిస్తున్నారు.

ఈ సందర్భంలోనే ఉర్దూ వారపత్రిక 'నయా అహద్' ప్రత్యేక సంచిక వెలువడుతుంది.

గిరిజన వీరుని వర్ధంతి

బెల్లంపల్లి, ఆగస్టు 8

అదిలాబాద్ జిల్లా, జన్నారం తాలూకాలో 1940 సంవత్సరంలో జరిగిన గిరిజన తిరుగుబాటు ఉద్యమంలో అమరులయినవారిలో గిరిజన వీరుడు శ్రీ కొమరంభీమ్ వర్ధంతిని ఆగస్టు 1 వ తేదీన లక్ష్మిపేట తాలూకా దేవాపూర్ గ్రామంలో జరిగాయి.

ఈ వర్ధంతి ఉత్సవంలో శ్రీ చిదంబరం తన్నాన్ని ఆవిష్కరించారు. శ్రీ కొమరం భీమ్ ఉత్సవానికి అధ్యక్షత వహించారు. జిల్లా రైతుసంఘ నాయకులు శ్రీ నరసయ్య ప్రసంగించారు.

సూయజ్ ప్రాంతంలో పోరాట విరమణ మండలం

వాషింగ్టన్, ఆగస్టు 8

సూయజ్ కాల్వకు ఉభయ పార్శ్వాలా 5 కి.మీ.ల విస్తీర్ణంలో పోరాట విరమణ మండలం వుంటుంది. ఈప్రదేశం అవతి భాగంలోనే సైన్యంవుంటుంది.

ఈ మండలాలకు కావలా కాయడం ప్రధానంగా ఇజ్రాయిల్, ఐక్య అరబ్ రిపబ్లిక్‌ల బాధ్యత అని, ఈ బాధ్యత నిర్వహణలో బహుశా శాంతి పర్యవేక్షణ సిబ్బంది సహాయం తీసుకొంటారనీ అధికార వర్గాలవారు చెప్పారు.

సూయజ్ మండలం పొడవునా బహుశా శాంతి పర్యవేక్షక సైనికులు వందమంది వున్నారు.

ప్రగతి నికేతన్

బాల బాలికల కాన్వెంటు స్కూలు

4 వ నెంబరు పోలీసు స్టేషన్ వద్ద

న్యూకాలనీ :: విజయవాడ - 2.

హాస్టలు నిర్వహణకు వెకంటికి గ్రేడు ఉపాధ్యాయులు మరియు 10 వ తరగతి చదివినవారు కావలయును.

వివరములకు వెంటనే ప్రిన్సిపాల్‌ను సంప్రదించండి.

కరస్పాండెంటు,

ఫోను :: 7971.

ప్యాస్! ప్యాస్! ప్యాస్!

"శ్రీ గిరిజా గైడ్"

కొంటె "ప్యాస్"

శ్రీ గిరిజా గైడ్స్

3, 4, 5 తరగతులకు

శ్రేష్ఠమైనవి!

రచన:

శ్రీ బి. కోదండరాం

Suvarna

1970 లో మీ అదృష్టం

మీ కిష్టమైన పువ్వుపేరు తెలుపుతూ మీ చిరునామాతో ఒక కార్డు వ్రాయండి. రానున్న 12 నెలల్లో మీ వ్యాపారంలో లాభపడ్డారు. ఉద్యోగంలో ప్రమోషన్, ట్రాన్స్‌ఫర్, జీతం పెరగడం, వివాహం మొదలగు వాటికి సలహాలు. దుష్టశక్తులవారినుండి నివారణ ఉపాయాలు తెలుపుతూ ఒక పాంఫ్లెట్ రు. 1-25 లకు మాత్రమే (పోస్టేజీ అదనం) పంపబడును. ఒకసారి ప్రయత్నించి చూడండి.

PT. DEVDUTT SHASTRI,
Raj Jyotishi (vav) P. B. 86,
Jullundur City.



తెలుగులో

వి. ఐ. లెనిన్ గ్రంథాలు

★

1. సోవియట్ సోషలిస్టు ప్రజాస్వామ్యం —వి. ఐ. లెనిన్ రు. 1-80
2. మార్క్స్ - ఏంగెల్స్ - మార్క్సిజం „ రు. 2-70
3. మార్క్సిజంయొక్క చారిత్రకాభివృద్ధిలో కొన్ని విశిష్ట లక్షణాలు „ రు. 0-15
4. రాజ్యాంగ యంత్రం - విప్లవం „ రు. 0-35
5. సోషలిస్టు భావశాస్త్రము, సంస్కృతి „ రు. 0-25
6. విప్లవ పదజాలం „ రు. 1-20
7. లెనిన్‌గురించి ఆత్మబంధువుల స్మృతులు „ రు. 1-80
8. రాజ్యాంగ యంత్రం „ రు. 0-10

★

పోస్టేజి అదనం — ప్రతులకు

విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్, (ఏలూరురోడ్) విజయవాడ-2

విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజార్, హైదరాబాద్

ADMA 268

10 వేల మంది వలంటీర్ల సమీకరణ

మహారాష్ట్ర కమ్యూనిస్టుసమితి నిర్ణయం

నాగపూర్, ఆగస్టు 9

బడా భూస్వాముల ఆక్రమణలోవున్న భూమిని తిరిగి ఆక్రమించే సందర్భంగా ఆగస్టు 15 న సత్యాగ్రహం జరిపేందుకు 10 వేలమంది వలంటీర్లను సమీకరించాలని మహారాష్ట్ర కమ్యూనిస్టు సమితి సంకల్పించింది.

ఈ విషయాన్ని కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎ. బి. బర్దన్ విన్న వత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, ఆయన మంత్రివర్గసభ్యులు అదాసాహెబ్ పాట్కర్, దేశముఖ్ రకరకులభూములను ఆక్రమించడానికి సన్నాహాలు జరుగుతున్నాయని శ్రీ బర్దన్ చెప్పారు.

రాజస్థాన్ బెదిరింపు

జైపూర్, ఆగస్టు 8

భూ ఆక్రమణ ఉద్యమాన్ని ఏమాత్రం సహించమని రాజస్థాన్ ప్రభుత్వం నేటిరాత్రి ప్రకటించింది.

భూపోరాటాన్ని గట్టిగా ఎదుర్కొనవలసిందిగా అధికారులకు ఆదేశాలు జారీచేసింది.

ఇక్కడ జూన్ ఒకటిన భారతకమ్యూనిస్టు పార్టీ భూ ఆక్రమణ జరుపుతున్న విషయం పాఠకులెరిగినదే.

హమేషా హుషారుగావుండేవారికి

టానిక్స్

నాణ్యమైన లో ఉడుపులు



బనియన్‌లు, వెస్ట్‌లు, అండర్ పాంట్‌లు.

పనిచేసేటప్పుడు, ప్రయాణంచేటప్పుడు, ఆడుకొనేటప్పుడు లేదా ఇంట్లో వున్నప్పుడు టాన్‌టెక్స్ లోడుపులు వేసుకోండి :

బనియన్లు, వెస్ట్‌లు, అండర్ పాంట్‌ల అనేక సైజులలో తెలుపుజేసినట్టివి, తెలుపుజేయనట్టివికూడా లభ్యంకాగలవు. అతి శ్రేష్ఠమైన ఈజిప్షియన్ నూలుతో తయారుచేయబడినందున ఇవి అతి తెల్లగావుండి, మేలిరకమై అతుకుకున్నట్టు సరిపోగలవు. అలా వెడల్పుచేసి, ఇలా దూరిపోండి. ఒకసారి టాన్‌టెక్స్ లోడుపులు వాడితే సర్వదా టాన్‌టెక్స్‌నే కోరుతారు. నేడే టాన్‌టెక్స్ లోడుపులు కొనండి.

సోల్ సెల్లింగ్ ఏజెంట్లు,
టి.టి. కృష్ణమాచారి అండ్ కంపెనీ
మద్రాసు.

పెద్ద షాపు లన్నింటిలో కలవు.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: వేమూరిపల్లి శ్రీకృష్ణ, ముద్రణ: స్వతంత్ర లిథో ప్రింటర్స్, విజయవాడ-1